




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:303 శుక్రవారం ,26-12-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో జగన్ ముఠా

మంగళగిరి (లక్ష్యం న్యూస్):



మారణాయుధాలు పట్టుకుని బహిరంగంగా ప్రదర్శనలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి చర్యలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ...

## ఐసిస్ ఉగ్రవాదుల్లా వైసీపీ సైకోల తీరు

### -మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

మంగళగిరి (లక్ష్యం న్యూస్):

వేట కత్తులతో జగన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చేస్తూ వైసీపీ సైకోలు రెచ్చిపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు మండిపడ్డారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరైనా పుట్టిన రోజు వేడుకలు రక్తదానాలు లేదా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తారు కానీ వేట కత్తులు,



## వాజ్‌పేయి సంస్కరణలే దేశాభివృద్ధికి కేంద్ర బిందువు



- భారతీయుల గుండెల్లో వాజ్‌పేయి చిరస్థాయిగా నిలుస్తారు
- ఎన్టీఆర్, వాజ్‌పేయి ఎప్పుడూ గుర్తుండేలా స్మృతీవనాల అభివృద్ధి
- సంపద సృష్టి పీపీపీ ద్వారానే సాధ్యమని 30 ఏళ్లుగా నిరూపితం
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే జైల్లో వేస్తామనే వారిని ఏమనాలి.?
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి యాత్ర ఆగదు
- వాజ్‌పేయి లాంటి మహోన్నత వ్యక్తులతో రాజకీయం చేశాను... ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేయాల్సి వస్తోంది

-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- రాజధానిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వాజ్ పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ

**అమరావతి, డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ ప్రవేశపెట్టిన సంస్కరణలే అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి వాజ్ పేయి సుపరిపాలన పరిచయం చేశారని కొనియాడారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వాజ్ పేయి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభలో ప్రసంగించారు. అంతక ముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

**వాజ్‌పేయి గుర్తుండేలా స్మృతీవనం**

డిసెంబర్ 25 ఒక చారిత్రాత్మక రోజు అని, యుగపురుషుడు వాజ్ పేయి పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 'వాజ్‌పేయి శత జయంతిని దేవతల రాజధాని ప్రజా రాజధానిలో నిర్వహించుకుంటున్నాం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉండేలా రాజధాని నిర్మిస్తున్నాం. ఇందుకు సహకరిస్తోన్న రైతులను అభినందిస్తున్నా. ఒక్క రూపాయి తీసుకోకుండా రాజధానికి 34 వేల ఎకరాల భూమిని రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. దేశం గర్వించే నేత, అరుదైన నాయకుడు వాజ్‌పేయ్. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలకు రాజధానిలో ఆయన

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ

- సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రాల్ బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ దంపతులు
- ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపిన మంత్రి
- చంద్రబాబు నాయుడుఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు వెల్లడి



**నెల్లూరు,(లక్ష్యం న్యూస్):** :క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరులోని సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రల్ బిషప్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారాయణ ఆయన సతీమణి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బిషప్ ప్రకాశం క్రీస్తు సందేశాన్ని వివరించారు.క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు నిర్వహించారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును, ఆనందాన్ని తీసుకురావాలని, కుటుంబ

## క్రిస్టమస్ వేడుకలో వైయస్ జగన్

వైయస్ఆర్ జిల్లా: (లక్ష్యం న్యూస్):

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగన్ పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా ఆయన ఈ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులంతా కలిసి పులివెందుల వాసులతో ఈ వేడుకల్లో పాల్గొన్నారుఅందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'ఈరోజు ఎంతో సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి నా



శుభాకాంక్షలు. ఒక నూతన విశ్వాసం ఆవిర్భవించిన ఈవేళ, మానవత్వాన్ని మరింత పరిమళింపచేసేలా, .మన అంకితభావాన్ని పునరుద్ధరిస్తూ.. తద్వారా ప్రజలందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేలా ముందుకు సాగుదాం'. మరోసారి మీ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.

## ప్రైవేటీకరణ వద్దన్నందుకు చంద్రబాబు కక్ష



నెల్లూరు (లక్ష్యం న్యూస్):

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు చేసిన ప్రజలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష పెంచుకున్నాడని, అందుకే ప్రజాభిప్రాయాన్ని కూడా లెక్క చేయకుండా తన కుట్రలకు మరింత పదును పెడుతున్నాడని నెల్లూరు జిల్లా వైయస్ఆర్‌సీపీఅధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేయడంతో ప్రైవేట్ సంస్థలు ప్రజా వ్యతిరేకతను గుర్తించి ముందుకురావడం లేదని వివరించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గాల్సిందిపోయి మెడికల్ కాలేజీలను దక్కించుకున్న ప్రైవేట్ సంస్థలకు వయొబిలిటీ గ్యాప్ ఫండ్ ఇస్తానని సరికొత్త ఆఫర్లు ప్రకటిస్తూ ప్రజాభిప్రాయం అంటే తనకు లెక్కలేదని సందేశం పంపుతున్నాడని కాకాణి ధ్వజమెత్తాడు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజా వైద్యరంగానికి ఉరి బిగించడమేనని

# కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం

# హామీ నెరవేర్చండి

- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
- సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పలు వినతులు
- రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం



**అమరావతి, డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):** వ్యవసాయం-అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం%-%2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు.

**ఉత్తమ విధానాలతో వృద్ధి సాధించాం**

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయం-అనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి... ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

**వ్యవసాయాభివృద్ధికి సహకరించాలంటూ చేసిన వినతులివే..**

అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి ఈ మేరకు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అగ్రికల్చర్ యూనివర్శిటితో సహా సీఎం సమర్పించిన వినతి పత్రంలో అంశాలివే...

- పీఎం ఆర్కేవీవై-పీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి.
- అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి.
- కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి.
- పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 2025%-%26 నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం.
- ప్రకృతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి.
- పీఎం-ప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి.
- ఎన్ఎంఎన్ఎఫ్ 2026%-%27 సంవత్సరానికి 10,000 సహజ సాగు క్లస్టర్లకు అనుమతి ఇవ్వాలి.
- 2025%-%26లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి.
- రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి.
- ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి.
- విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి.
- పులికాట్ సరస్సు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చాలి.
- ఆపరేషన్ గ్రీన్స్ కింద ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ వద్ద

## పెట్టుబడిదారులను
# భయపెట్టే కుట్రలో జగన్ ముఠా

(మొదటిపేజీ తరువాయి )

ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు వేట కొడవళ్లు వంటి మారణాయుధాలతో ప్రదర్శనలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం శోచనీయమని మండిపడ్డారు. ఇటువంటి హింసాత్మక ప్రదర్శనలు రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించడమే కాకుండా, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, స్పష్టమైన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడిదారులు, ప్రముఖ కంపెనీలు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతి, భద్రత, స్థిరమైన పాలన ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని.. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారు స్పష్టమైన విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్ర లో జగన్ ముఠా వైఎస్సార్‌సీపీ, జగన్ ముఠా హింసాత్మక ప్రదర్శనల ద్వారా రాష్ట్రాన్ని అశాంతి వైపు నెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో భాగంగానే ఈ తరహా మారణాయుధాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని అన్నారు. జగన్‌కు ఉన్న నేర చరిత్ర కారణంగానే ఇలాంటి సంస్కృతిని ఆయన ప్రోత్సహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. 'రఫా రఫా నరుకుతాం' ప్లకార్డులు ప్రజలు గమనిస్తున్నారు తమకు నచ్చని వారిని "రఫా రఫా నరుకుతాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం వైసీపీ శ్రేణుల మానసిక స్థితిని బహిర్గతం చేస్తోందన్నారు. ఇటువంటి బెదిరింపులు ప్రజాస్వామ్యంలో అనుమతించదగ్గవి కాదని స్పష్టం చేశారు. జగన్, వైసీపీ శ్రేణుల తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని, కానీ ఈ హింసాత్మక రాజకీయ సంస్కృతిని మాత్రం తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలను కఠినంగా అణచివేయాలని సూచించారు.అధికారంలోకి వచ్చేస్తున్నామని జగన్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేసిన పల్లా శ్రీనివాస్.. ప్రజలు ఇప్పటికే ఆయన హింసాత్మక పాలనను తిరస్కరించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని హింస, భయాందోళనల వైపు నెట్టే రాజకీయాలకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వబోరని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లే చంద్రబాబు నాయుడు గారి విజన్‌కు ప్రజలు అండగా ఉన్నారని స్పష్టం చేశారు. మారణాయుధాలు పట్టుకుని బహిరంగంగా ప్రదర్శనలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి చర్యలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ... ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు వేట కొడవళ్లు వంటి మారణాయుధాలతో ప్రదర్శనలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం శోచనీయమని మండిపడ్డారు. ఇటువంటి హింసాత్మక ప్రదర్శనలు రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించడమే కాకుండా, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, స్పష్టమైన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడిదారులు, ప్రముఖ కంపెనీలు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతి, భద్రత, స్థిరమైన పాలన ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని.. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారు స్పష్టమైన విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్ర లో జగన్ ముఠా వైఎస్సార్‌సీపీ, జగన్ ముఠా హింసాత్మక ప్రదర్శనల ద్వారా రాష్ట్రాన్ని అశాంతి వైపు నెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో భాగంగానే ఈ తరహా మారణాయుధాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని అన్నారు. జగన్‌కు ఉన్న నేర చరిత్ర కారణంగానే ఇలాంటి సంస్కృతిని ఆయన ప్రోత్సహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. 'రఫా రఫా నరుకుతాం' ప్లకార్డులు ప్రజలు గమనిస్తున్నారు తమకు నచ్చని వారిని "రఫా రఫా నరుకుతాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం వైసీపీ శ్రేణుల మానసిక స్థితిని బహిర్గతం చేస్తోందన్నారు. ఇటువంటి బెదిరింపులు ప్రజాస్వామ్యంలో అనుమతించదగ్గవి కాదని స్పష్టం చేశారు. జగన్, వైసీపీ శ్రేణుల తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని, కానీ ఈ హింసాత్మక రాజకీయ సంస్కృతిని మాత్రం తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలను కఠినంగా అణచివేయాలని సూచించారు.అధికారంలోకి వచ్చేస్తున్నామని జగన్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేసిన పల్లా శ్రీనివాస్.. ప్రజలు ఇప్పటికే ఆయన హింసాత్మక పాలనను తిరస్కరించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని హింస, భయాందోళనల వైపు నెట్టే రాజకీయాలకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వబోరని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లే చంద్రబాబు నాయుడు గారి విజన్‌కు ప్రజలు అండగా ఉన్నారని స్పష్టం చేశారు.

# ఐసీస్ ఉగ్రవాదుల్లా వైసీపీ సైకోల తీరు
## -మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు

(మొదటిపేజీ తరువాయి )

చేస్తున్నారు. కత్తులు తల్వార్లతో పుట్టిన రోజులేంటి జగన్? సైకో జగన్ పుట్టిన రోజు నాడు రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు అరాచకం చేశారు. ఐసీస్ ఉగ్రవాదుల మనస్థత్వం జగన్ అభిమానులకు ఉంది. నాలుగు ఐదు అడుగుల కత్తులతో కేకులు కట్ చేయడం ఏంటి. సమాజాన్ని ఏం చేయాలని వైసీపీ సైకోలు కత్తులతో వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వైసీపీ సైకోలు వ్యవహరిస్తున్నారు. మాజీ ఏఐజీ పొన్నవోలు సుధాకర్ మీడియా ముందుకొచ్చి గావు కేకలు పెడుతున్నారు. వెపన్స్ యాక్ట్ గురించి అసలు పొన్నవోలుకు తెలుసా? ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం వైసీపీ సైకోలపై కేసు పెట్టాల్సిన అవసరం ఉంది.

**కేజీ కేక్ కటింగ్ కు నాలుగు అడుగుల కత్తులా?:**

జగన్ పుట్టిన రోజు వేడుకల్లా కాకుండా అల్లర్లు ప్రేరేపించేలా వైసీపీ సైకోలు వేట కత్తులు, తల్వార్లతో వీరంగం సృష్టిస్తున్నారు. ఆ రోజు అమరావతి ఉద్యమంలో మహిళలపై దాడి చేశారు. నేడు టపాసులు కాల్చవద్దని చెబితే గర్భవతి అని కూడా చూడకుండా వైసీపీ సైకో అజయ్ దాడి చేశాడు. పోలీసులు వాడికి బుద్ధి చెబితే... వాడు మా పార్టీకి చెందిన వాడు కాదని వైసీపీ అంటోంది. మరీ ఎందుకు పోలీస్ కంప్లైంట్ ఇవ్వలేదు. మీ పార్టీ వాడు కాకపోతే జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో వాడేందుకు పాల్గొన్నాడు. గర్భిణీ భర్త కంప్లైంట్ చేసేదాకా వైసీపీ ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలి. గొర్రెను చంపి ఆ రక్తంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అభిషేకం చేస్తున్నారు. దీన్ని ఎవరు ఖండించడం లేదు? వైసీపీలో ఉన్నవాళ్లంతా ఉన్మాదులు. చేయడం మేం చేయలేదని చెప్పడం వైసీపీకే చెల్లింది. వైఎస్ వివేకా హత్య కేసును చంద్రబాబుపై అభియోగం మోపావ్. జగన్ రెడ్డి తాను చేసి ఇతరులపై నెట్టడం ఆయనకే చెల్లింది. ఐసీసీ మాదిరి ఉన్మాదుల్లా జగన్ రెడ్డి సైకోలు వ్యవహరిస్తున్నారు. జగన్ ఏమైనా ఊరి దేవత బలివ్వడానికి? జనాన్ని భయపెట్టాడు కాబట్టే జగన్ రెడ్డికి ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా బుద్ధి చెప్పరు. ప్రజలు భయపడేలా వైసీపీ సైకోలు రూడ్లపై ఉన్మాదం చేస్తున్నారు.

**11 సీట్లు దేవుడు రాసిన స్క్రిప్ట్:**

జగన్ చేసిన అవినీతికి దేవుడు రాసిన స్క్రిప్ట్ ప్రకారం 11 సీట్లకు పరిమితం చేశారు. అమరావతిలో మహిళాపై దాడి చేయించావ్. నేడు గర్భిణీ స్త్రీపై దాడి చేయించావ్. తల్లి చెల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన వాడివి నీకు స్త్రీ విలువ ఏం తెలుస్తుంది. రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన దుర్మార్గుడు జగన్. మనుషులను చంపించడంలో జగన్ ఉన్మాదం. అందుకే జగన్ కు 11 సీట్లు ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలు చేయడం లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చంద్రబాబు ఏనుగు అయితే జగన్ చిట్టెలుక. అర్ధరాత్రి 1 గంటకు టాపాసులు కాల్చుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఉన్మాదులు వైసీపీ సైకోలు. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి జన్మదిన వేడుకలు నిర్వహించలేదు. పదవి పోయిందని క్రూరత్వంలో ఇలాంటి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తలుచుకుంటే వైసీపీ కార్యకర్తలు బయటికి కూడా రాలేరు. కానీ ప్రభుత్వం ఆ పని చేయదు. జగన్ ఎలుకతో సమానం. తొక్కితే పాతాళానికి పోతాడు. జగన్, వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తల వెంట్రుకలు కూడా పీకలేరు.

**చంద్రబాబు కేసుల్లో ఆధారాలు లేవని హైకోర్టే చెప్పింది:**

చంద్రబాబుపై కావాలనే తప్పుడు కేసులు పెట్టావ్. హైకోర్టే స్పష్టంగా చెప్పింది. కేసులో ఆధారాలు ఏం లేవని. ఐదేళ్లు సీఎంగా ఉండి హు కిల్డ్ బాబాయ్ వివేకా అంటే సమాధానం చెప్పలేదు. వైఎస్ వివేకా హత్య ఎలా జరిగింది, ఎవరు చేశారో జగన్ కు తెలుసు. విశాఖలో కోడి కత్తి డ్రామా ఆడి హైదరాబాద్ కు వెళ్లి ట్రీట్ మెంట్ చేయించుకున్నావ్. అదే పోలీసులపై దౌర్జన్య పూరితంగా మాట్లాడుతున్నావ్. 2029 లో నువ్వు వచ్చేది లేదు సచ్చేది లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశావ్. రాష్ట్రానికి అనేక సమస్యలు సృష్టించి వెళ్లావు. నీలాంటి ఉన్మాది కోసం ఆలోచించుకుంటూ కూర్చుంటే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది. పెట్టుబడులు తీసుకురావాలి, యువతకు ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో చంద్రబాబు, లోకేష్ లు పని చేస్తున్నారు. జగన్, సకలశాఖ మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి ఉన్మాదులను కట్టడి చేయాలి. పోలీసులు కూడా ముందస్తుగానే ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి. జగన్ వద్ద రూ.43 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇక్కడ కాకపోతే బెంగళూరు, ఇంగ్లాండుకు వెళ్లిపోతాడు. కానీ కార్యకర్తలు ఇక్కడే ఉండాలి మీ భవిష్యత్ గురించి ఆలోచించుకోండి. జగన్ లాంటి ఉన్మాదికి దూరంగా ఉండండి.

## రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ

(మొదటిపేజీ తరువాయి )

సంతోషంగా గడిపే సమయం అని. పరస్పర గౌరవం, ప్రేమతో నిండిన వాతావరణం ప్రతి ఇంటా నెలకొనాలని..క్రిస్మస్ అనేది విశ్వవ్యాప్తమైన పండుగ అని ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అని... ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు..ఈ క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు...అదేవిధంగా గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరుకున్నట్లు మంత్రి నారాయణ తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం
# హామీ నెరవేర్చండి

(మొదటిపేజీ తరువాయి )

పెండింగ్‌లో ఉన్న రూ.19.05 కోట్ల నిధుల విడుదల చేయాలి.

- ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు అనుమతులివ్వాలి.
- ఎన్ఐఎఫ్‌టీఈఎం ప్రాంతీయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి.
- ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి.
- రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటుకు అనుమతివ్వాలి.
- ఎన్ఎఫ్‌డీబీ అమరావతికి తరలించాలి.
- పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి.
- అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలి.





## వాజ్‌పేయి సంస్కరణలే
# దేశాభివృద్ధికి కేంద్ర బిందువు



(మొదటిపేజీ తరువాయి )

విగ్రహం ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కోరారు. చరిత్ర గుర్తుంచుకునేలా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పాం. ఈ నెల 11 నుంచి అటల్ మోదీ సుపరిపాలన యాత్రను బీజేపీ చేపట్టింది. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్ పేయ్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. మూడు పార్టీల నేతలంతా కలిసి అటల్ మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేశారు. ఆయన చరిత్ర, చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తుండేలా స్మృతీవనం ఏర్పాటు చేస్తాం' అని సీఎం అన్నారు.

**నాకు నిత్య స్ఫూర్తి ఎన్టీఆర్**

తనకు నిత్యం స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక భావజాలనికి బీజం వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. 'ఎన్టీఆర్, వాజ్‌పేయి చాలా చనువుగా ఉండేవారు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరా గాంధీ రద్దు చేస్తే అద్వానీ, వాజ్ పేయి ఎన్టీఆర్‌ను ముందుకు నడిపించారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు బీజం వేసి ప్రభుత్వాన్ని కూడా ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్, వాజ్ పేయి ప్రజలకు ఎప్పుడూ గుర్తుండేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం' అని స్పష్టం చేశారు.

**దేశ ప్రగతికి వాజ్‌పేయి గట్టి పునాదులు**

'నేను చాలామంది నేతలను దగ్గరగా చూశాను. నాడు వాజ్ పేయ్, నేడు ప్రధాని మోదీ విశిష్ట లక్షణాలు, చరిత్ర తిరగరాసే నాయకత్వం ఉన్నవారు. వాజ్ పేయి మధ్యప్రదేశ్‌లో సాధారణ కుటుంబంలో జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. జన్‌సంగ్, బీజేపీ నుంచి 10 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎంపికయ్యారు. వాజ్‌పేయి తెలివైన నాయకుడే కాదు.. అద్భుత కవి..మానవతా వాది. నాతో చాలా సన్నిహితంగా ఉంటారు. నేను ఆయన ఆలోచనలు తెలిసిన వ్యక్తిని. దేశ ప్రగతికి గట్టి పునాదులు వేశారు. నేడు జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే దానికి ఆయన చొరవే కారణం. మనదేశంలో రోడ్లు గతంలో అధ్వాన్నంగా ఉండేవి. నేను చిన్నదేశమైన మలేషియాకు వెళ్లి అక్కడున్న 8 వరుసల రహదారులను చూసి వాజ్ పేయ్‌కి వివరించాను. ఇంతపెద్ద దేశంలోనే మనం మంచి రోడ్డు వేయలేకపోతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో మొదటి సారి చెన్నై-తడకు జాతీయ రహదారి నిర్మించారు. నాలెడ్జి ఎకానమీకి వెన్నెముక టెలికామ్ సెక్టార్‌లో డీరెగ్యులేషన్ ప్రారంభించి ప్రగతికి పునాది వేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ 4జీ రివల్యూషన్‌తో ముందుకు దూసుకెళ్తున్నారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి అవుతుంది..ఏ దేశం కంటే మనం తక్కువ కాదని చెప్పి ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్ పేయ్. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, వంటి వివిధ ప్రాజెక్టులు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో గతంలో చిన్న ఎయిర్ పోర్టు ఉండేది... పెద్దగా విమానాలు వచ్చేవి కావు. విమానాశ్రయం అభివృద్ధి కోసం వాజ్ పేయిని కలిసిన వెంటనే ఓపెన్ స్కై పాలసీ తీసుకొచ్చారు. హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు వచ్చిందంటే దానికి కారణం వాజ్ పేయి. ఓపెన్ స్కై పాలసీ, నగరాల మధ్య రహదారులు లాంటి వివిధ సంస్కరణలు దేశ ప్రగతికి కీలక బిందువుగా నిలిచాయి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అబ్దుల్ కలాం, వాజ్‌పేయి భారత రత్నాలు**

అణుపరీక్షలు చేస్తే దేశానికి నిధులు ఇవ్వమని అప్పట్లోనే అమెరికా స్పష్టం చేసినా వెరవకుండా అణుపరీక్షలు నిర్వహించారు. 1999లో 36 మంది ఏపీ నుంచి ఎంపీలయ్యారు. 29 మంది టీడీపీ, ఏడుగురు బీజేపీ నుంచి గెలిచి వాజ్ పేయికి అండగా నిలిచారు. నాటి కార్గిల్ యుద్ధం, నేటి సింధూర్ చరిత్రలో నిలుస్తాయి. మన దేశం జోలికి వస్తే... మన శక్తి ఏంటో ప్రపంచానికి చూపిన నేతలు వాజ్ పేయి, మోదీ. దేశంలో అణువిద్యుత్‌కు అబ్దుల్ కలాం శ్రీకారం చుట్టారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా వాజ్ పేయి ఎంపిక చేశారు. అందులో నేను కూడా భాగస్వామిగా ఉండడం నా అదృష్టం. అబ్దుల్ కలాం, వాజ్ పేయి భారత రత్నాలు. కొందరు నాయకులు స్ఫూర్తినిస్తారు. మరి కొంతమంది దేశం కోసం బతుకుతారు... దేశం కోసమే ఆలోచిస్తారు. వంద ఏళ్ల తర్వాత కూడా వాజ్‌పేయిని స్మరించుకుంటున్నామంటే అదీ ఆయన గొప్పతనం. భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా వాజ్ పేయి ఉంటారు. సుపరిపాలన ఆయన చూపిన మార్గం' అని అన్నారు.

**హైటెక్ సిటీతో సైబరాబాద్.. క్వాంటం వ్యాలీతో అమరావతి ప్రారంభం**

'మోదీ వచ్చాక 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానికి వచ్చింది. త్వరలోనే 3వ స్థానానికి వస్తాం. 2047 నాటికి మన దేశం ప్రపంచంలో నెంబర్ 1గా తయారవుతుంది. ఆ సత్తా, శక్తి నరేంద్రమోదీకి ఉంది. తెలుగువారిని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటా. ప్రపంచంలో భారతీయులు నెంబర్ 1గా ఉంటారు. భారతీయుల్లో తెలుగువారు నెంబర్ 1గా ఉంటారు. శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎంగా చేశారు. ప్రజల కోసం ఆయన బతికారు.. ఆలోచించారు. ఏ పదవిలో ఉన్నా వన్నె తెస్తారు. ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. ఎప్పుడూ ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో నిలవాలని పని



చేస్తున్నారు. ఇటువంటి నాయకులతో పని చేయడం ఆనందంగా ఉంది. రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచాం.. ఇంకా గేరు మార్చుతాం. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ భవనాలను వాజ్ పేయి ప్రారంభించారు. హైటెక్ సిటీతో సైబరాబాద్ ప్రారంభమైంది. క్వాంటమ్ వ్యాలీతో అమరావతి ప్రారంభమవుతోంది.

**మెడికల్ కాలేజీలు కట్టే వారిని జైల్లో పెడతారా.?**

అమరావతి, పోలవరం, హైవేలు వంటి కీలక ప్రాజెక్టులకు మోదీ, కేంద్రం సహకరిస్తోంది. రాష్ట్రం మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉంది. ఇప్పుడు నిలదొక్కుకుని ముందుకెళ్తోంది. వాజ్ పేయి చేసిన అభ్యుద్ధి, చూపిన దారి అందరికీ స్ఫూర్తి. పీపీపీ విధానం గురించి తెలియని వారు ప్రైవేట్ పరం అంటూ మాట్లాడుతున్నారు. కేంద్రం కూడా పీపీపీ విధానంపై స్పష్టంగా ఉంది. మెరుగైన సేవలు, ఉద్యోగాలు కల్పించాలంటే పీపీపీ విధానం బెస్ట్ అని చెప్తోంది. పీపీపీ పద్దతిలో చేపట్టే మెడికల్ కాలేజీల నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఆర్థిక మద్దతు కూడా ఇస్తున్నాం. పీపీపీ విధానంలో రోడ్డు వేస్తే, ఎయిర్ పోర్టు కడితే ప్రైవేట్ వ్యక్తులకు చెందదు.. ప్రభుత్వం ఆధీనంలోనే ఉంటుంది. నియమాల ప్రకారం కొన్ని సంవత్సరాలు నిర్వహించి ప్రభుత్వాలకు అప్పగిస్తారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడితే జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. అభివృద్ధి చేసే వారిని జైల్లో పెడతామనే వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించుకోవాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచలో నెంబర్ 1గా ఉండాలంటే... దానికి ఏపీ ట్రెండ్ సెట్టర్‌గా ఉండాలని నేను ఆలోచన చేస్తున్నా. అలాంటి నేను రాష్ట్రంలోని అభివృద్ధి వ్యతిరేకులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. నాడు వాజ్ పేయితో కలిసి రాజకీయం చేశాను... కానీ నేడు చిల్లర వ్యక్తులతో రాజకీయాలు చేస్తున్నందుకు బాధగా ఉంది. ఎవరెన్ని చెప్పినా, అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదు. హెల్త్, వెల్త్, హ్యాపీని ఏపీని అందించేందుకు ఎన్టీఆర్, వాజ్ పేయ్ స్ఫూర్తితో ముందుకెళ్తా' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం.

(మొదటిపేజీ తరువాయి )

అమరావతి..(లక్ష్యం న్యూస్):

- హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణ
- ప్రత్యేక పూజల తర్వాత నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి పనులు ప్రారంభించిన మంత్రి
- %దీం+%ం7 అంతస్తుల్లో ఐకానిక్ భవనం గా హై కోర్టు నిర్మాణం
- ......నారాయణ,మంత్రి కామెంట్స్....
- అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి
- మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నాం
- నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్ తో ఈరోజు హై కోర్టు పనులు ప్రారంభించాం
- మొత్తం 21 లక్షల చ. అ విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్ తో హై కోర్టు నిర్మాణం జరుగుతుంది
- 2,4,6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి
- 8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుంది
- మొత్తం 45000 టన్నుల స్టీల్ ను భవనానికి వాడుతున్నాం
- 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని



లక్ష్యంగా పెట్టుకున్నాం- గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయి

# ప్రైవేటీకరణ వద్దన్నందుకు చంద్రబాబు కక్ష

**(మొదటిపేజీ తరువాయి )**

తమ సంతకాల ద్వారా ప్రజలు స్పష్టం చేసినా కమీషన్ల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారడానికి సిద్ధపడిపోయాడని ఆరోపించారు. మాజీ సీఎం వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే భయంతోనే చంద్రబాబు మెడికల్ కాలేజీలను పూర్తి చేయకుండా వదిలేశాడని.. వేతలనాల రూపంలో ప్రైవేటుకి రెండేళ్లలో రూ. 1400 కోట్లు చెల్లించే బదులు ఆ డబ్బుతో మెడికల్ కాలేజీలు కట్టొచ్చు కదా అని ప్రశ్నించారు. వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో తన జీవితకాలమంతా హుందాగా రాజకీయాలు చేస్తున్నానని చెప్పిన చంద్రబాబు మాటలపై కాకాణి ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఒక్కో ఎన్నికకి ఒక్కో పార్టీతో జట్టు కట్టే చంద్రబాబు.. జీవితమంతా చిల్లర రాజకీయాలే చేశాడని దుయ్యబట్టాడు. సొంతంగా పార్టీ పెట్టి సొంతంగా అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్ గారి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకి లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే...

**ప్రజాభిప్రాయాన్నే చంద్రబాబు సవాల్ చేస్తున్నాడు**

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న దురహంకార నిర్ణయంపై రాష్ట్ర ప్రజలు భగ్గుమంటున్నారు.

వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేశారు. అన్ని పార్టీలకు సంబంధించిన ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణని గవర్నర్‌కి నివేదించడం జరిగింది. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రైవేటీకరణ నుంచి వెనక్కి తగ్గకుండా నియంతలా వ్యవహరిస్తున్నాడు. కోటి మందికిపైగా ప్రజలు సంతకాలు చేస్తే తన నిర్ణయం పై పునరాలోచన చేయాలన్న కనీసం జ్ఞానం లేకుండా పోయింది. అది చాలదన్నట్టు తన కుట్రకు మరింత పదును పెడుతున్నాడు. మొదట ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాలను, భూములను ఎకరం వంద రూపాయలకే కట్టబెట్టిన చంద్రబాబు.. ఆ తర్వాత రెండేళ్లపాటు జీతభత్యాలకయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పాడు. కానీ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం లేదు. కానీ దీనిపై తన నిర్ణయాన్ని మార్చుకోకుండా నష్టం వస్తే వయొబిలిటీ గ్యాప్ ఫండ్ కింద ఆ నష్టాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందంటూ ప్రజల సొమ్మును ప్రైవేటుకు దోచిపెట్టేలా మరో ప్రజా వ్యతిరేక నిర్ణయం ప్రకటించాడు. ఇదంతా చూస్తుంటే ప్రజల అభీష్టానికే చంద్రబాబు సవాల్ విసురుతున్నట్టుంది. ఓటేసిన ప్రజలు ఏం చెప్పినా నాకు అనవసరం. నేను చేసేది చేసేదే అన్నట్టు.. ప్రజలు వద్దంటున్నా ప్రైవేటీకరణ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. కమీషన్ల కోసం ఎంతకైనా దిగజారడానికి సిద్ధమన్న సంకేతాలు పంపుతున్నాడు. ప్రైవేటీకరణ వద్దన్న ప్రజలపై కక్ష పెంచుకున్నాడు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వైద్య రంగాన్ని ఉరితీయడమేనని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నా.. ఉరి తీయడానికైనా సిద్ధమే అన్నట్టుగా చంద్రబాబు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడు.

వైయస్ జగన్‌కి మంచి పేరొస్తుందనే ఈ కుట్ర

చంద్రబాబు రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసినా ఏనాడూ ఒక్క మెడికల్ కాలేజీనైనా నిర్మించాలనే ఆలోచన చేయలేదు. కానీ

మాజీ సీఎం వైయస్ జగన్ గారు ఐదేళ్లలోనే 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేయడాన్ని చూసి చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడు. మెడికల్ కాలేజీల పెండింగ్ పనులను పూర్తి చేస్తే ఆయనకు మంచి పేరొస్తుందనే భయంతోనే చంద్రబాబు ప్రైవేటీకరిస్తున్నాడు. దాని కోసం ఎన్ని పాపాలు చేయడానికైనా వెనుకాడటం లేదు. అందుకే ప్రజా వైద్యరంగానికి ఉరి తాడు బిగించడానికి కూడా సిద్ధపడ్డాడు. ప్రభుత్వ రంగంలో ఉన్న కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా వచ్చే కమీషన్ల కోసం అడ్డదారులు తొక్కుతున్నాడు. మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని ఆయనకు అర్థమైంది కాబట్టే అధికారంలో ఉన్న కాలంలో వీలైనంత దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడు. పనిలో పనిగా వైద్యరంగంలో జగన్ మార్క్ పాలనను కనిపించకుండా చేయాలన్నదే లక్ష్యంగా నిర్దేశించుకున్నాడు. ప్రైవేటీకరణ చేయాలన్న తన లక్ష్యాన్ని ఎలాగైనా నెరవేర్చుకోవడం కోసం పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ నివేదికను కూడా ఎల్లో మీడియాలో వక్రీకరించడానికి చంద్రబాబు ఏమాత్రం వెనుకాడలేదు.

**ఆ డబ్బుతో మెడికల్ కాలేజీలు కట్టొచ్చు కదా**

ఒక్కో మెడికల్ కాలేజీకి జీతాల రూపంలో రెండేళ్లలో సుమారు రూ. 140 కోట్లు.. పది మెడికల్ కాలేజీలకు రూ. 1400 కోట్లతోపాటు వయొబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వడానికి సిద్ధపడిన సీఎం చంద్రబాబు ఆ డబ్బుతో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? ఇంత అయాచిత లబ్ధి ప్రైవేటు వ్యక్తులకు చేకూర్చాలని సీఎం చంద్రబాబు తహతహలాడుతున్నాడంటే.. వారితో కుదుర్చుకున్న డీల్ ఏంటి? ఆ డీల్ ద్వారా చంద్రబాబుకి వచ్చే ప్రయోజనమెంత అనేది ప్రజలే చర్చించుకుంటున్నారు. దీనిపై ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. దేశంలో ఎక్కడైనా ప్రభుత్వ రంగంలో కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందా? దాని వలన ప్రజలకు ఏం ఉపయోగం లేకపోయినా ఎక్కడా లేని సాంప్రదాయాన్ని ఏపీకి ఎందుకు తీసుకొస్తున్నట్టు? ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా ఆదాయం లేకుండా వ్యాపారాలు చేస్తారా? అలాంటి ప్రైవేట్ వ్యక్తుల కోసం వకాల్తా పుచ్చుకుని చంద్రబాబు మాట్లాడటం సిగ్గుచేటు. కరోనా సంక్షోభ సమయంలో ఫీజుల పేరుతో ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల్ని దోచుకున్న దారుణాలు చూసి కూడా అలాంటి వారికి వరుసపెట్టి ఆఫర్లు ప్రకటించడం వెనుక చంద్రబాబు ఉద్దేశం ఏంటి? ఆ రోజున ప్రాణాలకు తెగించి సేవలందించిన ప్రభుత్వ ఆస్పత్రులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టాలనుకోవడం దిక్కుమాలిన నిర్ణయం. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వైయస్ఆర్‌సీపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో అమలైన విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసేశారు. 108, 104 అంబులెన్స్‌లు రోడ్లపై కనిపించడం లేదు. జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చి ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా చేశారు. వీటన్నింటికీ తిలోదకాలిచ్చి ప్రైవేటు పరం చేయడం ద్వారా వైద్యరంగాన్ని ఉద్ధరిస్తానంటే చంద్రబాబుని ప్రజలు ఎలా నమ్ముతారు? ఇప్పటికైనా ప్రైవేటీకరణపై చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు**

వాజ్‌పేయి విగ్రహావిష్కరణ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తన జీవితకాలమంతా హుందాగా రాజకీయాలు చేశానిని, ఏనాడూ చిల్లర రాజకీయాలు చేయలేదని గొప్పలు చెప్పుకున్నాడు. 2004 లో చంద్రబాబు కారణంగా వాజ్‌పేయి ఆరు నెలల ముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లి అధికారాన్ని కోల్పోయిన మాట వాస్తవం కాదా? చంద్రబాబు స్వార్థం కారణంగానే దేశంలో ఆ రోజున వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోయింది. 2004 లో ఓడిపోయాక 2009 ఎన్నికల్లో బీజేపీని వదిలి ఇతర పార్టీలతో జతకట్టిన చంద్రబాబు చేసింది చిల్లర రాజకీయాలు కావా? అధికారం కోసం ఒక్కో ఎన్నికకు ఒక్కో పార్టీతో జట్టుకట్టడం వర్కవుట్ కాకపోతే వదిలిపెట్టడం చిల్లర రాజకీయాలు కాదా? మోడీ ఆంధ్రాకి వస్తే అరెస్ట్ చేస్తానని చెప్పిన చంద్రబాబు 2014లో ఆయనతో కలిసి జతకట్టాడు. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం ఆయన్ని అనరాని మాటలన్నాడు. ఆ పార్టీకి దూరంగా జరిగి పోటీ చేశాడు. 2024 లో మళ్లీ అదికారం కోసం మోడీ భజన మొదలుపెట్టాడు. ఇవన్నీ అవకాశవాద చిల్లర రాజకీయాలు కావా? చంద్రబాబు రెండు నాల్కల ధోరణి, రెండు కళ్ల సిద్ధాంతం దేశంలో ఎవరికీ ఉండదు. పార్టీ పెట్టినప్పటి నుంచి జరిగిన మూడు ఎన్నికల్లోనూ సొంతంగానే పోటీ చేసిన వైయస్ జగన్ గారి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు. అధికారం కోసం వైయస్ జగన్ గారు ఏ రోజూ దిగజారుడు రాజకీయాలు చేయలేదని కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టంచేశారు.

# రంగా నాడుకు సిద్ధం..

విశాఖపట్టణం, డిసెంబర్ 25, (లక్ష్యం న్యూస్): సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కాపు సమాజంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన ఒక చారిత్రక ఘట్టం జరిగింది. కాపునాడు పేరుతో తొలి భారీ సభను వంగవీటి మోహన రంగారావు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు, గౌరవం కావాలన్న ఆకాంక్షకు ఆ సభ ప్రతీకగా నిలిచింది. ఆ ఒక్క సభతోనే రంగా పేరు రాష్ట్ర రాజకీయాల్లో మార్మోగింది. విజయవాడ పరిధిలోనే పరిమితమయ్యే నేతగా కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక కేంద్రంగా ఆయన ఎదిగారు. రంగా రాజకీయ ప్రస్థానం సామాజిక ఉద్యమాలతో ముడిపడి సాగింది. పేదలు, బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చిపెట్టాయి. అయితే 1988 డిసెంబర్ 26న విజయవాడలోనే ఆయన హత్యకు గురికావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఆ తర్వాత కూడా కాపునాడు వేదికపై అనేక మంది నాయకులు ముందుకు వచ్చి, సమాజంలో చైతన్యం కొనసాగించే ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నం వేదికగా 'రంగా నాడు' పేరిట ఒక భారీ సభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రంగా వర్ధంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ఆయన అభిమానులు, అనుచరులు కలిసి నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రముఖులను ఆహ్వానిస్తూ, విశాఖ బీచ్ వద్ద లక్ష మందికిపైగా ప్రజలతో సభ నిర్వహించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఈ ప్రకటనతోనే విశాఖ జిల్లా తో పాటు కోస్తా ప్రాంతం అంతటా ఆసక్తి నెలకొంది. ఈ సభలో ఏ అంశాలు ప్రస్తావిస్తారు, ఎలాంటి తీర్మానాలు తీసుకుంటారు అన్నదానిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. రంగా తన జీవితమంతా సామాజిక న్యాయం కోసం అంకితం చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అభిమానులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం జూలై 4న ఆయన జయంతి రోజున, అలాగే డిసెంబర్ 26న వర్ధంతి రోజున విగ్రహావిష్కరణలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా మారింది. కానీ ఈసారి విశాఖలో లక్షలాది మందితో సభ నిర్వహించాలనే ఆలోచన రాజకీయంగా, సామాజికంగా కూడా ఉత్కంఠను పెంచుతోంది. సాగర ఘోషలా సాగే ఈ రంగా నాడు సభ ఎటువంటి రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్నారు. రాజ్యాధికారం తమకు దక్కాలన్న కోరిక దశాబ్దాలుగా నెరవేరకపోవడం వల్ల కొంత అసంతృప్తి ఉంది. అదే సమయంలో రంగా వంటి నేతల ఆశయాలను యువతకు చేరవేయాలన్న బాధ్యత కూడా ఉందనే భావన కనిపిస్తోంది. మరి విశాఖ వేదికగా జరిగే ఈ సభ ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో, ఏ దిశగా చర్చను మళ్లిస్తుందో అన్నది చూడాల్సిందే. అయితే ప్రస్తుతం మాత్రం రంగా నాడుపై అందరి చూపూ కేంద్రీకృతమై ఉందన్నది వాస్తవం.

# జగన్ ఫ్యామిలీతో మేనల్లుడు

కడప, డిసెంబర్ 25, (లక్ష్యం న్యూస్): వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి క్రిస్మస్ ప్రత్యేకం. దశాబ్దాలుగా ఆ కుటుంబం క్రిస్టియానిటీని అనుసరిస్తూ వస్తోంది. అయితే ఎంత దూరంలో ఉన్న క్రిస్మస్ పర్వదినాల నాడు పులివెందుల రావడం ఆనవాయితీగా ఉంది. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఇది కాస్త ఎక్కువైంది. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కుటుంబమంతా ఒకచోట కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటూ వస్తోంది. 2019 ఎన్నికల వరకు అంతా కలిసి ఉంది ఆ కుటుంబం. కానీ తదనంతర పరిణామాలతోనే ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు మారిపోయారు. వివేకానంద రెడ్డి హత్య కేసు, ఆపై సోదరుడితో షర్మిల విభేదించడం వంటి కారణాలతో ఆ కుటుంబంలో చీలిక స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు రాజకీయంగా జగన్మోహన్ రెడ్డితో షర్మిల విభేదించడంతో ఆ రెండు కుటుంబాలు కలిసే అవకాశం లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇటీవల జగన్మోహన్ రెడ్డి జన్మదినం నాడు శుభాకాంక్షలు తెలిపారు షర్మిల. థాంక్యూ షర్మిలమ్మ అంటూ జగన్మోహన్ రెడ్డి సైతం స్పందించారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో ఉన్నారు. అక్కడే క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కుటుంబమంతా ఒకే ఫ్రేమ్ లోకి వచ్చింది. జగన్మోహన్ రెడ్డి, భార్య భారతి, తల్లి విజయమ్మ తో పాటు ఇతర కుటుంబ సభ్యులంతా ఒకే చోట క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తోంది. కానీ జగన్ సోదరి షర్మిల మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రెండు రోజుల కిందట సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సమయంలో వారి మధ్య గొడవలు సద్దుమణిగాయని అంత భావించారు. కానీ ఇంతలోనే ఆ కుటుంబం అంతా ఒకచోట చేరింది. షర్మిల కనిపించలేదు కానీ.. ఆమె కుమారుడు మాత్రం భారతీ రెడ్డి పక్కనే కూర్చుంటూ ఫోటోకు ఫోజులిచ్చారు. దీంతో తెరవెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డితో షర్మిల ను కలిపేందుకు కుటుంబ పెద్దలతో పాటు శ్రేయోభిలాషులు రంగంలోకి దిగినట్లు ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో షర్మిల కుమారుడు కుటుంబంతో ఫోటోలకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొద్ది రోజుల కిందట షర్మిల కుమారుడు వివాహ వేడుకలు జరిగాయి. అయితే ఆ వేడుకలకు జగన్ హాజరు కాలేదు. అంతకుముందు నిశ్చితార్థ వేడుకలకు మాత్రం జగన్ దంపతులు హాజరయ్యారు. మేనల్లుడికి శుభాకాంక్షలు తెలిపారు. అప్పట్లో కూడా జగన్మోహన్ రెడ్డితో ఫోటోలు దిగేందుకు షర్మిల అయిష్టత చూపినట్లు సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే ఈ మధ్యన ఇద్దరికీ పొలిటికల్ డ్యామేజ్ జరగడంతో సంధి కుదిర్చినట్లు ప్రచారం నడిచింది. ఇటువంటి సమయంలోనే జగన్ ఫ్యామిలీతో షర్మిల కుమారుడు కనిపించడం కొత్త చర్చకు దారితీస్తోంది. మున్ముందు ఆ కుటుంబ పరిణామాలు మారే అవకాశం ఉంది. మరో వైపు గతంలో కూడా అనేక రాజకీయ కుటుంబాల్లో ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. కానీ జగన్?షర్మిల వ్యవహారం మాత్రం సాధారణ రాజకీయ విభేదాలను దాటి వ్యక్తిగత స్థాయికి వెళ్లిందనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. అందుకే ఈ అంశం ఎప్పటికప్పుడు చర్చకు వస్తూనే ఉంది. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగాబాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, జగన్?షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జి డి సి సి చైర్మన్ మక్కెన





వినుకొండ:(లక్ష్యం న్యూస్):డిసెంబర్ 26వినుకొండ మండలం స్వగ్రామమైన కోటప్పనగర్ నందు లి"క్రిస్మస్ పండుగ"లి సందర్భంగా చర్చిలో జరిగిన ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని క్రైస్తవసోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన లిజీడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ మక్కెన మల్లికార్జునరావు.

## తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ మరియు శాంతి నిలయం చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు విడదల రజిని



చిలకలూరిపేట (లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 :క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట పట్టణంలోని తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ మరియు శాంతి నిలయం చర్చిలలో మాజీ మంత్రి వర్యులు విడదల రజిని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ బ్రదర్ షాలేం రాజు, శాంతి నిలయం చర్చి పాస్టర్ నందమూరి క్రిష్టఫర్ లు విడదల రజిని కి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విడదల రజిని మాట్లాడుతూ,"ఈ క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపాలని, అందరికీ మంచి జరగాలని, ఆరోగ్యం, శాంతి, సమానతలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. యువతకు మంచి మార్గాన్ని ఆ ఏసుక్రీస్తు చూపాలని కోరుకుంటున్నాను. క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు" అని తెలిపారు. సర్వ మానవాళి శ్రేయస్సు కోసం యేసుక్రీస్తు పశువులపాకలో జన్మించారని, ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, కరుణ మార్గంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు.

## పార్టీ కార్యాలయంలో యరపతినేని దంపతుల పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్సీ టిడిపి యువ నాయకులు




పిడుగురాళ్ల (లక్ష్యం న్యూస్):)డిసెంబర్ 25 : గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు - నాగమణి దంపతుల ల పెళ్లిరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎస్సీ యూత్ వర్ల రత్నం ,చల్లగుండ్ల బాబు ,గుండాల ఆనంద్ ,గుజ్జర్లపూడి కరుణాకర్ ,చల్లగుండ్ల రూబెన్ ,నడికుడి వెంకటేశ్వరావు , మొగిలి ఏడుకొండలరావు ,బొక్క శ్రీనివాసరావు ,అరుణ్, చల్లగుండ్ల భాస్కర్ ,కొండేపోగు బాబు ,గంధం శశి,పసుపులేటి అఖిల్,బడిపాటి గురవయ్య,కుక్కముడి నాగేశ్వరరావు,ఒంగూరి రాకేష్,సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ సైదా కి శుభాకాంక్షలు తెలియజేసిన. కన్నా



సత్తెనపల్లి:(లక్ష్యం న్యూస్): ప్రతినిధి డిసెంబర్ 26గుంటూరు పట్టణం సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ స్వగృహం నందు నూతనంగా నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ జాన్ సైదా. మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శ్రీ జాన్ సైదా ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఏసుక్రీస్తు లోక రక్షకుడు మీ కొరకుపుట్టియున్నాడు
## కనుల పండుగాక్రిస్మస్ ఆరాధన



**బద్వేలు డిసెంబర్,25 (లక్ష్యం న్యూస్):**
బద్వేలు పట్టణంలోని సుందరయ్య కాలనీలో బ్లెస్సింగ్ చర్చిలో గురువారం క్రిస్మస్ ఆరాధన ఘనంగా జరిగినది. బ్లెస్సింగ్ చర్చి సభ్యులంతా పాల్గొని స్తుతి గానాలతో ప్రార్థనలు చేశారు.ఇందులో భాగంగా వృద్ధులైన విధవ రాళ్లకు మరియు ఎస్టీలకు చీరలు బట్టలు అందజేశారు. అనంతరం క్రిస్మస్ దైవ సందేశం అందించిన రెవ.వీర దాసరి భాస్కర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు 2000 సంవత్సరాల క్రిందట పరలోకము నుండి మానవ రుపిగా ఈ భూలోకానికి వచ్చి మరియ గర్భంలో జన్మించి ప్రపంచ మానవాళికి. శాంతిని వెలుగును సమాధానం ప్రేమను దయ కనికరము చూపాలని.ప్రతి ఒక్కరు నిత్య వెలుగులో ఉండాలని.ప్రజలందరూ పాపమును విడిచిపెట్టాలని దేవుని దీవెనలు కులమత బేధము లేకుండా అందరూ ఆశీర్వాద పొందాలని ఆకాంక్షించాము.బ్లెస్సింగ్ చర్చి సంఘస్తులు పాల్గొన్నారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జెశారు.

# క్రీస్తు మార్గం
## - శాంతి మార్గం



**టంగుటూరు డిసెంబర్ 25 లక్ష్యం న్యూస్**
సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన యేసు క్రీస్తు ప్రభువు జన్మదిన వేడుకలను క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగానూ భక్తితోను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోధకులు మాట్లాడుతూ శాంతి దయ కరుణ ప్రేమ క్షమాగుణం అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లిన గొప్ప ఆదర్శమూర్తి ప్రభువైన ఏసుక్రీస్తుని పేర్కొన్నారు. టంగుటూరు లోనిన్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిర ప్రాంగణం లో న్యూలైఫ్ హోలీ మినిస్ట్రీస్ అధినేత డాక్టర్. రెవరెండ్ సుదర్శన్ బాబు అధ్యక్షతన న్యూలైఫ్ క్రిస్మస్ ఆరాధన జరిగింది. ఈ కార్యక్రమం లో రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ బాబు ప్రత్యేక క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కాగా సమాయేలు, మెర్సీ గ్రీటింగ్స్ అందించారు. వేలాది మంది గా ప్రజలు హాజరై ప్రభువుని ఆరాధించారు.ఎస్తేర్ ప్రభుదాస్ మరియు అమృత సుదర్శన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సెల్ టీడీపీ జనరల్ సెక్రెటరీ మల్లూరు.
## సుభాకర్(టోని) నిర్వహించిన క్రిస్మస్ వేడుకల ల్లో పాల్గొన్న
## - డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి డిసెంబర్,25 (లక్ష్యం న్యూస్):**
గురువారం రోజు మధ్యాహ్నం రాముడన్న వీరాభిమాని, టీడీపీ రాజంపేట పార్లమెంట్ క్రిస్టియన్ జనరల్ సెక్రెటరీ మల్లూరు సుభాకర్ ( టోని ) ఆధ్వర్యంలో మిస్పా చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి.ఈ కార్యక్రమానికి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి హాజరై వేడుకలను మరింత,శోభాయమానంగా తీర్చిదిద్దారు క్రిస్మస్ వేడుకలు ఆత్మీయతతో భక్తిశ్రద్ధలతో సాగాయి.కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలు ప్రాధాన్యంగా వెలువడ్డాయి.ఈ వేడుకలు ప్రాంతీయ ప్రజల్లో ఆనందోత్సాహాన్ని నింపి, సామాజిక సమరసతకు ప్రతీకగా నిలిచాయి.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదర్ భాష, మరియు పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ,అర్చన విద్యాసంస్థల చైర్మన్ మదనమోహన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, డీలర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నేత యం. అప్పలరాజు పైఅక్రమంగా పెట్టిన పిడి చట్టం ఎత్తివేయాలి
## - కామనురు శ్రీనివాసులురెడ్డి

**కడప డిసెంబర్,25 (లక్ష్యం న్యూస్):**
సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కేసును ఎత్తివేసి అతనిని వెంటనే విడుదల చేయాలనిసిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు కడప జిల్లాలోని కమలాపురం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఆయనను చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగాఖండిస్తున్నదన్నారుఫార్మా లాబీ కార్పొరేట్లకు కొమ్ము కాసి వారిని సంతృప్తి పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతోందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 2013 మే నెలలో నమోదైన కేసు మొదలు తాజాగా రాజయ్య పేట బల్క్ డ్రగ్ పార్క్ కేసు వరకు మొత్తం 19 కేసుల్లో ప్రభుత్వం అప్పల రాజును నిందితునిగా పేర్కొందన్నారు.కానీ ఆ 19 కేసుల్లో రెండింటిలో కోర్టులు నిర్దోషిగా తేల్చగా 12 కేసులు మూసి వేయబడ్డాయని ఒక కేసు సివిల్ వివాదంగా ఖరారు చేయగా మరో నాలుగు




కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు .ఇందులో 151 సెక్షన్ కేసులే ఎక్కువ కాబట్టి అప్పల రాజును నిర్బంధించాలన్న దుర్బుద్ధితో నమోదు చేసిన పిడి చట్టం కేసు అక్రమమని స్పష్టంగా అర్థమవుతోందన్నారు ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు, అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీనవర్గాల వారికోసం అలాగే వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదార్ల ప్రయోజనాలు కాపాడడానికి అప్పలరాజు ఉద్యమాల్లో పాల్గొంటున్నారన్నారు . వాటికి నాయకత్వం వహిస్తున్నారు తప్ప స్వంత ప్రయోజనాలకోసం కాదని ప్రజల ప్రభుత్వ ఆస్థుల్ని కాపాడే ధ్యేయంతో ప్రజల్ని కదిలించి ఉద్యమాలు నడుపుతున్నందుకే ప్రభుత్వం ఆయనపై కక్షకట్టిందన్నారు.పిడి చట్టం నోటీసులో పేర్కొన్నట్టు అప్పలరాజు భూకబ్జాదారు కాదని కార్పొరేట్ల లాభాల కోసం సముద్ర తీరాన్ని పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టి రాజ్యాంగం చట్టప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలను సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఎవరిపైనా గూండాగిరి,చేయలేదన్నారుగంజాయి ఎర్రచందనం రేపిస్టులు హ్యూమన్ ట్రాఫికింగ్ చేసేవారిని వదిలి నిజాయితీతో నిస్వార్థంగా ప్రజలకోసం పోరాడుతున్న అప్పల రాజుపై పిడి చట్టం ప్రయోగించడం ప్రభుత్వ నైజాన్ని తెలియజేస్తున్నదన్నారు.ప్రజల కోసం పనిచేస్తున్న అప్పల రాజుపై చట్ట విరుద్దంగా బనాయించిన అక్రమ పిడి చట్టం కేసును ఉపసంహరించి వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర వాదులు వామపక్ష, లౌకిక పార్టీలు సంఘాలు ప్రభుత్వ చర్యను ఖండించాలని పిడి యాక్టు కేసును ఉపసంహరించేలా ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కన్నవారి కన్నీరు తుడిచిన 'ఖాకీ' కవచం!

### రాయచోటి పోలీసుల మానవీయ కోణం..
### అభినందించిన ఎస్.పి ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

**రాయచోటి డిసెంబర్,25(లక్ష్యంన్యూస్):**
గురువారం ఉదయం 9 గంటల సమయం. రాయచోటి పట్టణంలోని మహబూబ్ బాషా వీధిలో సందడి నెలకొంది. కానీ, బి.నాగార్జున ఇంట్లో మాత్రం ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది.4 ఏళ్ల చిన్నారి శ్రీహాన్ ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కొడుకు కళ్లముందు లేకపోవడంతో ఆ తల్లిదండ్రుల గుండె ఆగినంత పనైంది వీధి వీధి గాలించారు. పిలిచారు కానీ ఫలితం లేదు దిక్కుతోచని స్థితిలో వారు పరుగెత్తుకుంటూ రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు.మొదలైన 'మిషన్ శ్రీహాన్'..తల్లిదండ్రుల కళ్ళలో భయాన్ని చూసిన సీఐ బీవీ. చలపతి క్షణం కూడా వృధా చేయలేదు.వెంటనే ఎస్ఐ జహీర్ కానిస్టేబుళ్లు పవన్ కుమార్ దామోదర్ లతో ఒక టీమ్ ఏర్పాటు చేశారు."బిడ్డ ఎక్కడికి పోడు మేమున్నాం "అని




ధైర్యం చెప్పి గాలింపు మొదలుపెట్టారు. ఒకవైపు టెక్నాలజీ సీసీ కెమెరాలు మరోవైపు క్షేత్రస్థాయి నెట్వర్క్ పోలీసు యంత్రాంగం ఉరుకులు పెట్టింది. సరిగ్గా అదే సమయంలో ఏడుస్తూ రోడ్డుపై వెళ్తున్న పిల్లాడిని గమనించిన ఒక మటన్ వ్యాపారి, బాబును మసీదుకు చేర్చారు. మసీదు మైకులో పిలుపు పోలీసుల స్పందన..!మసీదు నుండి బాబు ఆచూకీ గురించి అనౌన్స్మెంట్ వస్తున్న తరుణంలోనే నిరంతరం అప్రమత్తంగా ఉన్న పోలీసు బృందం అక్కడికి చేరుకుంది. ఫిర్యాదు అందిన కేవలం 10 నిమిషాల్లోనే పిల్లాడిని క్షేమంగా భుజాన ఎత్తుకున్నారు.కన్నీటి దృశ్యం స్టేషన్లో ఎదురుచూస్తున్న తల్లిదండ్రుల వద్దకు పోలీసులు బాబును తీసుకురాగానే ఆ తండ్రి తన బిడ్డను హత్తుకుని ఏడ్చిన తీరు అక్కడున్న వారిని కదిలించింది. 10 నిమిషాల క్రితం ఉన్న భయం ఇప్పుడు అనంతమైన కృతజ్ఞతగా మారింది.ఎస్.పి అభినందనలు ఈ వేగవంతమైన రెస్క్యూ ఆపరేషన్ గురించి తెలుసుకున్న జిల్లా ఎస్.పి ధీరజ్ కునుబిల్లి పోలీసు బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. "సమయస్ఫూర్తి,బాధ్యత కలిస్తే ఫలితం ఇలాగే ఉంటుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన అధికారులకు నా అభినందనలు" అని ఆయన కొనియాడారు.పోలీసు అంటే కేవలం లాఠీ మాత్రమే కాదు ఆపదలో అండగా నిలిచే భరోసా అని రాయచోటి పోలీసులు మరోసారి నిరూపించారు.

## హైవే రోడ్డు వర్క్ పేరుతో ప్రభుత్వ భూములను కొల్లగొట్టడం దుర్మార్గం

**సిద్దవటం డిసెంబర్,25 (లక్ష్యం న్యూస్):**
సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 937 లో 150 ఎకరాల విస్తీర్ణంలో హైవే రోడ్డు వర్కు చేస్తూ కాంట్రాక్టర్లు ప్రభుత్వ భూమి దౌర్జన్యంగా ఆక్రమించుకుని 50 ఎకరాలు చదును చేసిన వారిపైన వెంటనే కేసు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య సురేష్ బాబు డిమాండ్ చేశారు.గురువారం ఉదయం పెద్దపల్లి రెవెన్యూ పొలం 937లో హైవే కాంట్రాక్టులు ఆక్రమించుకొన్న భూమి వద్ద ఎస్.కె నగర్ దళితులు ధర్నా శిబిరం వద్దకు వెళ్లి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ కోనేటి నరసయ్య సురేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎస్.కె.నగర్ సోమశిల నిర్వాసితులైన దళితులు పేదలు 2013 అసైన్మెంట్ కమిటీలో 70 మందికి ఆమోదం పొందారు.అప్పటి నుంచి పేదలు ఆ భూములను జెసిబి లు ట్రాక్టర్లతో చదును చేసి లక్షల రూపాయలు పేదలు ఖర్చు చేశారు.అడప దడప సాగు చేసేవారు.ఆ భూములను రోడ్డు వర్కు చేస్తూ కాంట్రాక్టర్లు ఆ భూములను కూడా స్వాధీనం చేసుకుని దాదాపు 50 ఎకరాలు చదును చేశారు తాసిల్దారు ఆర్డిఓ కలెక్టరు వెంటనే వారి పైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయినా పేదలకు భూ పంపిణీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అన్నారు.అధికార ప్రతిపక్ష రాజకీయ నాయకులు ధనవంతులు ప్రభుత్వ భూములపై పెట్రేగిపోతున్నారు వారిని అదుపు చేయడంలో రెవెన్యూ పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది అన్నారుఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పేదలకు మూడు ఎకరాలు చొప్పున ప్రభుత్వ భూ పంపిణీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిద్ధవటం మండలంలో ప్రభుత్వ భూములు వేల ఎకరాలు కబ్జా గురైన అన్నారు.రెవెన్యూ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ



జరపాలని డిమాండ్ చేశారు.లేనియెడల భూమి లేని నిరుపేదలందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న పుల్లయ్య ఓబులయ్య చెన్నకేశవులు ఐవరయ్య పెంచలయ్య శంకరయ్య లక్ష్మమ్మ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట పార్లమెంటరీ కార్యదర్శిగా షేక్ జానీ



**మాచర్ల డిసెంబర్ 25 లక్ష్యం న్యూస్**
నరసరావుపేట పార్లమెంటరీ కార్యదర్శిగా మాజీ కౌన్సిలర్ షేక్ జానీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ తరఫున 24వ వార్డు కౌన్సిలర్గా సేవలందించినట్లు తెలిపారు. మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీలోనే క్రియాశీలకంగా కొనసాగుతున్నానని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తనపై ఎన్నో ఇబ్బందులు పెట్టినప్పటికీ పార్టీని వీడలేదని చెప్పారు. తన నివాసాన్ని జేసీబీతో కూల్చివేయడం, రేషన్ కార్డు తొలగించడం, నీటి కనెక్షన్ నిలిపివేయడం వంటి ఇబ్బందులు ఎదురైనా వాటన్నింటినీ భరించి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగినట్లు పేర్కొన్నారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశానని, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపే తన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు.పార్టీలో చేసిన కృషిని గుర్తించి తనకు నరసరావుపేట పార్లమెంటరీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రి నారా లోకేష్లకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ముస్లిం సంపదను ఐటీ పార్కుకు ఇవ్వటం తగదు
## వైఎస్ఆర్సిపి స్టేట్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ హిమామ్ హుస్సేన్ అభ్యంతరం



**తెనాలి డిసెంబరు 25 ( లక్ష్యం న్యూస్,డెల్టా బ్యూరో)**
ముస్లింల సంపద అంజుమన్-ఏ ఇస్లామియ సంస్థ ఆస్తులను చంద్రబాబు సర్కారు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం దారుణమని, దానిని వెంటనే విరమించుకోవాలని వైఎస్ఆర్సిపి స్టేట్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ హిమాం హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం అమర్తలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1915వ సంవత్సరంలో అంజుమన్-ఏ ఇస్లామియా సంస్థకు చిన్న కాకానిలో 187/1,201/2,2,201/20,202/బి, 203/ఏ,బి,204/ఏ,సి అండ్ డి,222/2 ఏ, అండ్ 2బి నంబర్లలోగల 81.23 ఎకరాల భూమిని ముస్లిం సమాజ అభ్యున్నతి కోసం దాతలు ఇచ్చారని,దానికి సంబంధించి పత్రాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. ముస్లింలకు స్కిల్ డెవలప్మెంట్ కోసం,లైబ్రరీ, ముస్లిం పిల్లలకు స్కాలర్ షిప్ ల కోసం,ముస్లింలకు విద్యా సంస్థల కోసం ఈ భూమిని అప్పగించారన్నారు. వర్ఫ్ బోర్డుకు ఐటీ శాఖ మంత్రి ఓఎస్ఓ,పర్సనల్ పిఏ వక్ఫ్ బోర్డుకు ఈ81.23 ఎకరాల భూమిలో 71.57 ఎకరాల భూమిని ఐటీ పార్క్ కోసం ఇవ్వాల్సిందిగా కోరారని,దీంతో రాష్ట్ర వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి (సీఈఓ), వక్ఫ్ బోర్డు చైర్మన్,తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎందుకంత హడావుడిగా వక్ఫ్ బోర్డు కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. దీనికి కలెక్టర్ స్వయంగా పచ్చ మీడియాకు టెండర్లు పిలుస్తూ ప్రకటనలు ఇవ్వడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ భూముల జోలికి రాకుండా ముస్లిం సమాజ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. దీని వెనుక ఉన్న వక్ఫ్ బోర్డు సీఈఓపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని హుస్సేన్ డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలని, కమిటీకి సూత్రధారిగా వ్యవహరిస్తున్న తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పౌ చర్యలు తీసుకుని వక్ఫ్ ఆస్తులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే వైఎస్సార్ సీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హుస్సేన్ హెచ్చరించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శుక్రవారం ,26-12-2025

## విలియం కేరి మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




రాజుపాలెం (లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 :కోటనెమలిపురి గ్రామంలో స్థానిక విలియం కేరి మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సంఘ కాపరి రెవ. వాసా నవయ్య మరియు హేప్సిబా ల నేతృత్వంలో ఈ వేడుకలను నిర్వహించారు.ముఖ్య అంశాలు: దైవ సందేశం: ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన సంఘ కాపరి వాసా నవయ్య భక్తులకు క్రిస్మస్ శుభకాంక్షలు తెలియజేస్తూ,క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి మరియు కరుణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ విశేషాలు: చర్చి ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, క్రిస్మస్ చెట్లతో సుందరంగా అలంకరించారు.సంఘ పెద్దలు, మహిళలు, యువకులు మరియు చిన్నపిల్లలు కలిసి ఆలపించిన కెరల్స్ (క్రిస్మస్ కీర్తనలు) అందరినీ అలరించాయి.ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు: ఈ వేడుకల్లో చర్చి కమిటీ సభ్యులు, మహిళా విభాగం, యువజన విభాగం మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాసా నవయ్య మరియు హేప్సిబా మాట్లాడుతూ.. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలని, లోకమంతా శాంతితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.విలియం కేరి మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా జరిగిన క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు.నేడు మా చర్చిలో సంఘ కాపరి రెవ. వాసా నవయ్య & హేప్సిబా ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.సంఘ పెద్దలు, యువకులు, మహిళలు మరియు చిన్నపిల్లల భాగస్వామ్యంతో దైవ ఆరాధన, కీర్తనలు మరియు ప్రత్యేక ప్రసంగం



నిర్వహించబడింది.

## తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఓగురి వెంకటేశ్వర్లు(బుజ్జి ) నియామకం

కారంపూడి(లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 : తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఓగురి వెంకటేశ్వర్లు(బుజ్జి ) తెలుగుదేశం పార్టీ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలు మేరకు బుధవారం నియమించారు. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఓగురి వెంకటేశ్వర్లు (బుజ్జి) కి పదవి దక్కింది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపుకు తమ పాత్ర కూడా ఉన్నట్లు గమనించి ఈ అవకాశాన్ని తమకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా ప్రకటించడం ఎంతో సంతోషకరమైన విషయం



అన్నారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు కర్తవ్యంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కొండపల్లి అమరలింగయ్య, కొండపల్లి, చిన్న అప్పారావు, పావులూరి కోటేశ్వరరావు, వంకాయలపాటి బ్రహ్మయ్య, ఓగూరు నరేంద్ర, ఓగురి రామారావు, యల్లాటి శీను, ఓగూరి రామకృష్ణ, నెల్లూరి. సుబ్బయ్య పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన ఓగురి వెంకటేశ్వర్లు ( బుజ్జి ) కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓపెన్ కబాడీ టోర్నమెంట్ ను నిర్వహించినా లెనిన్ నగర్ యూత్





పిడుగురాళ్ల (లక్ష్యం న్యూస్):డిసెంబర్ 25 :పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంపిడుగురాళ్ల మండలం లోలెనిన్ నగర్ అభివృద్ధి ప్రదాత గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతోక్రిస్టమస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా లెనిన్ నగర్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఓపెన్ కబాడీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు హోరాహోరీగా జరిగిన మ్యాచ్ లలో తలపడి గెలిచిన మూడు టీమ్ లకు పిడుగురాళ్ల పట్టణ కూటమి నాయకుల ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను , నియోజకవర్గ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, జనసేన మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, నియోజకవర్గ



తెలుగు యువత అధ్యక్షులు నెకరికంటి శివ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,1వ వార్డ్ ఇంచార్జి దేవుళ్ళ కామేశ్వర రావు పాల్గొన్నారు.ఆర్గనైజింగ్ కమిటీ+. శ్యామ్, ఖ. ప్రకాష్,వీ. రవి,వీ. ప్రేమ్ సాగర్,దీ. రమేష్ ఎ. సాగర్, దీ.



సంగీతరావు,+. ప్రసాదరావుబహుమతులు గెలుపొందిన విజేతలు1వ ప్రైజ్ నెకరికంటి శివ యూత్2వ ప్రైజ్ వా.వీ.యూత్ లెనిన్ నగర్3వ ప్రైజ్ ఐ.మస్తాన్ టీం కారంపూడి విజేతలుగా గెలుపొందారు.

## రహదారుల నిర్మాణంతో భావి బాపట్లకు గట్టి పునాదులు

కర్లపాలెం (లక్ష్యం న్యూస్):పతినిధి డిసెంబర్ 25:బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రథమంగా కావలసిన మంచి రహదారులను పర్యాటక ప్రాంతాల వైపు నిర్మిస్తూ నియోజకవర్గ పురోగతికి గట్టి పునాదులు వేస్తున్న శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారు. నియోజకవర్గ పరిధిలోని పాండురంగపురాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి, అలాగే కర్లపాలెం పెదపులుగు వారి పాలెం రహదారి నిర్మాణా నికి నిధులు మంజూరు చేయించిన మన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారికి



హృదయపూర్వక ధన్యవాదాలు. ఏ నియోజకవర్గంలో అయితే రహదారులు బాగుంటాయో, ఆ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుందనడానికి నిదర్శనం మన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు. రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇట్లు లి షేక్ బాజీ టిడిపి కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ

## పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా డిఎన్ఆర్

సత్తెనపల్లి(లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 : నరసరావుపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గా సత్తెనపల్లి పట్టణం నుంచి డి.ఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దరువూరి నాగేశ్వరావు పేరు ప్రకటించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రాంబో బుడే నియోజకవర్గ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సయ్యద్ నాగుల్ షరీఫ్ 30 వ వార్డు అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి కౌజు నెహ్రు..ఘనంగా సత్కరించిన ..

**టిడిపి మాజీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల మహిళ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి..**

(లక్ష్యం న్యూస్):)డిసెంబర్ 26, కాకినాడ జిల్లా ప్రతినిధి కాకినాడ రూరల్ (బి వి బి) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ అనే కౌజు నెహ్రూ కు ఇటీవల టిడిపి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి గా ఏకగ్రీవయ్యారు. అధిష్టానం అతను సేవలను గుర్తించి పదవి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల మహిళా అధ్యక్షురాలు ఏటుకూరు నాగమణి కౌజు నెహ్రు కు దుస్సాలువతో పూలదండ వేసి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది అని అనడానికి నిదర్శనమే ఈరోజు కౌజు నెహ్రూ టిడిపి జిల్లా




పార్లమెంట్ అధికార ప్రతినిధి పదవి ఇవ్వడమేనని అన్నారు. ఇచ్చిన పదోని సద్వినియోగం చేసుకుని మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లోక రక్షకుడు ఏసు క్రీస్తు...

### ఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ అబ్రహం..

- భక్తిశ్రద్ధలతో వేడుకగా క్రిస్టమస్ పండుగ.
- పలు చర్చిలలో దైవ ప్రార్ధనలు సందేశాలు.


రేపల్లె.. (లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 సర్వ మానవాళికి లోక రక్షకుడు ఏసు క్రీస్తు అని ఏ ఈ ఎల్ సి చర్చ్ పాస్టర్ అబ్రహం అన్నారు.. క్రిస్టమస్ పండుగ సందర్భంగా పట్నంలోని ఇసుకపల్లి లో గల ఆంధ్ర ఇవాంజికల్ లూధరన్ చర్చ్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహం దైవ సందేశం అందజేశారు ఈ సందర్భంగా క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఆయన చూపిన ప్రేమ కరుణ దయ గుణం మార్గాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా పలు చర్చిలలో క్రిస్టమస్ పండుగను సంతోషకర వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు పట్నంలోని ఐఆర్ ఈ ఎఫ్ చర్చి నందు రెవరెండ్ రెబ్బ ఇమ్మానియేల్.. జాన్ ప్రసాద్ లు భక్తి గీతాలు పాడుతూ క్రీస్తు సందేశాన్ని దైవజనులకు అందించారు.. ఐదవ వార్డులోని ఓలి వల కొండ చర్చి.. పలు క్రీస్తు దేవాలయాల్లో క్రైస్తవ సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులతో ప్రత్యేక ప్రార్ధనలు భక్తి గీతాలు ఆలపించారు.. నెల రోజులుగా పలు క్రీస్తు దేవాలయాల్లో జరుగుతున్న ప్రార్ధనలు దైవ సందేశాలు క్రిస్మస్ పండుగ వేడుకలతో ఘనంగా ముగిశాయి క్రైస్తవ సోదర సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు రేపల్లె పట్టణ పరిసర ప్రాంతాల గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్దలతో క్రైస్తవ సోదరీ సోదరీమణులు కుటుంబ సభ్యులతో బంధువులతో వేడుకగా జరుపుకున్నారు....

## మోపిదేవి శ్రీను ఆఫీసులో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**రేపల్లె.. (లక్ష్యం న్యూస్):డిసెంబర్ 25** ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నీవలేని నీ ఎదుటివారిని కూడా ప్రేమించవలెను అన్నారు. సమాజంలో ప్రేమ కరుణ దయ ఎల్లప్పుడూ ఉండాలని . అందరినీ ప్రేమించినప్పుడే మనం ప్రేమించబడతామని క్రీస్తు సందేశం మానవాళికి మార్గదర్శకమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దామెర్ల రాజారావు బేతపూడి కోటేశ్వరరావు సజ్జనరావు ఎం జయరామయ్య. సొంటి శ్రీనివాసరావు బలరాం. రాంబాబు దాసు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికలు ముందు చెప్పేవి ఏది మాకు జరగదు అదే కదా రాజకీయం : విజయ్ కుమార్


హుకుంపేట (లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25 :అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గడికించుమండ గ్రామంలో ఉంటున్నాను. మా గ్రామంలో ఉన్న సమస్యల గురించి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో నా ఈ చిన్న ప్రయత్నం.నా పేరు విజయ్ కుమార్ నేను ప్రజలకు ఒక్క విషయం చెప్పాలనుకుంటున్నాను. ఒక గిరిజన ఆదివాసి బిడ్డగా ప్రజలకు సూటిగా అడిగే ఒకే ఒక ప్రశ్న. ఏంటి అంటే మీ సమస్యలు ఐటీడీఏ స్పందన రోజు ఇచ్చింది నెరవేరుతుందా ...? అధికారుల దృష్టిలోకి తీసుకువెళ్లింది నెరవేరుతుందా...? పంచాయితీలో సర్పంచ్ కి ఇచ్చింది నెరవేరుతుందా...? ప్రజా సమస్యలనేది అధికారులు నేరుగా మన గ్రామమునకు వచ్చి సమస్య తెలుసుకొని ఆ సమస్య పరిష్కరించాల్సింది పోయి అధికారులు దాకా మనము 20 లేదా 30 సార్లు తిరుగుతున్న కూడా కనీసం అధికారులు మన గ్రామం లోకి వచ్చి చూసింది లేదు. ముఖ్యంగా చెప్పాలి అంటే ఎన్నో గ్రామంలో వాటర్ సమస్య డ్రైనేజీ సమస్య రోడ్డు సమస్య ఇంకా చెప్పాలంటే ఎన్నో సమస్యలు ఉన్నాయి. సరిగ్గా పెన్షన్ కూడా కొంతమందికి అందట్లేదు. ఇలాంటి సమస్యలు వెలుగులోకి తీసుకుని వెళ్తే అధికారులు మాత్రం ఆ సమస్యను గాలికి వదిలేసి ప్రయత్నాలు చేస్తున్నారు. అంతే ఎందుకు మా గడికించుమండ గ్రామంలోనే మేము ఎన్నోసార్లు అధికారులకు ఎమ్మెల్యేకు కూడా తెలియజేశాం. కానీ మాకు డ్రైనేజ్ ఇంతవరకు రాలేదు . అలానే ఎంతోమంది అధికారులు దృష్టిలోకి రాజకీయ నాయకులు దృష్టిలోకి ఎన్నోసార్లు తీసుకుని విస్కీ పోయి మా జీవితం మా పరిస్థితి ఇంతే అనుకునే దాకా కూడా ఈ రాజకీయ నాయకులు తెస్తున్నారు. మరి ముఖ్యంగా చెప్పాలంటే మనం ఓటేసి గెలిపించిన వాళ్లే మనలను తొక్కేస్తున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే సరైన నాయకున్ని ఎన్నుకొని మన గ్రామంలో ఉన్న సమస్య మనమే పరిష్కరించుకుందాం. మీ విజయ్ కుమార్.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



## డబ్బు కోసం పరిగెత్తుతూ...నిద్రనే కోల్పోతున్న మనిషి!

### -సంపాదించిన సొమ్ముతో నిద్రమాత్ర వేసుకునే పరిస్థితి తెచ్చుకోకండి



డబ్బు సంపాదన ఒత్తిడి లో నిద్ర లేమితో నిద్రమాత్రలకు బానిస అవుతున్న దృశ్యం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 25((లక్ష్యం న్యూస్)::**
ఈ రోజుల్లో డబ్బు సంపాదిం చాలనే తపన మనిషిని యంత్రంలా మార్చేస్తోంది. ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకూ ఒకటే పరుగుడ ఒకటే ఆలోచనడ 'ఇంకా సంపాదించాలి'. కానీ ఆ పరుగు చివరకు మనిషిని నిద్రలేని రాత్రులకూ, మందుల మీద ఆధారపడే జీవితానికీ తీసుకెళ్తుందన్న విషయాన్ని చాలామంది గ్రహించడం లేదు.రోజంతా పని ఒత్తిడితో నలిగి పోయిన మనసుకు రాత్రి ప్రశాంతత దూరమవుతోంది. కళ్లకు నిద్ర రావడం లేదు. డబ్బుతో అన్నీ కొనగలమనే భ్రమలో చివరకు నిద్రమాత్రలు కొనాల్సిన పరిస్థితి ఏర్పడు తోంది. సంపాదించిన సొమ్ము ఆరోగ్యాన్ని కాపాడకుండా, దాన్నే నాశనం చేసే దిశగా మారడం ఆందోళన కలిగించే అంశంగా మారింది.వైద్యుల మాటల్లో చెప్పాలంటే, అధిక పని ఒత్తిడి, నిరంతర ఆలోచ నలు, విశ్రాంతి లేని జీవనశైలి వల్ల నిద్రలేమి సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. నిద్రలేమి శరీరానికే కాదు, మనసుకూ తీవ్రమైన దెబ్బ తీయడమే కాకుండా గుండె జబ్బులు, రక్తపోటు, డిప్రెషన్ వంటి సమస్యలకు దారి తీస్తుందని వారు హెచ్చరిస్తు న్నారు. ధనం అవసరం. జీవనానికి ఆధారం. కానీ అదే జీవితం మీద ఆధిపత్యం చెలాయిస్తే దాని ఫలితం వినాశనమే. కుటుంబంతో గడిపే సమయం, మనసుకు కావాల్సిన విశ్రాంతి, శరీరానికి అవసరమైన నిద్ర ఇవన్నీ లేకుండా జీవితం సంపూర్ణం కాదనే సత్యాన్ని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది.డబ్బు జీవించడానికి కావాలిడకానీ నిద్ర కోల్పోయే స్థాయిలో కాదు.సంపాదన ఆరోగ్యాన్ని దూరం చేస్తే, ఆ సంపాదన ఎంతటి విజయమవుతుందో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

## ఏసుక్రీస్తు జననం లోకానికి శుభోదయం

**ఆముదాలవలస,డిసెంబర్ 25, (లక్ష్యం న్యూస్):ప్రతినిధి,.**
ఆముదాలవలస నియోజకవర్గంలో ఏసుక్రీస్తు జననం తో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏసుక్రీస్తు జననంతో మానవజాతికి గొప్ప శుభోదయం అంటూ చర్చల్లో ప్రార్ధననిర్వహించారు.గురువారం క్రిస్మస్ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలోని పలు చర్చలలో ఏసుక్రీస్తు సేవకులు ఘనంగా ప్రార్ధనలు చేశారు .యేసుక్రీస్తు జననం ద్వారా మానవజాతి యొక్క పాప శాప నుండి విడుదల విమోచన కలిగిందని దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి అవకాశం లేని మన పట్ల దేవుని కృప ద్వారా ఏసుక్రీస్తు నందు మానవులు విశ్వాసం ఉంచడం మానవులు చేసిన పాపాలు ఒప్పుకొని ఏసుక్రీస్తు రక్తంతో కడగబడుట ద్వారామానవులకు దేవుని రాజ్యంలో ప్రవేశం యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనకు రక్షణ అనుగ్రహించబడింది. తద్వారా క్రీస్తునందు పూర్తి విశ్వాసంతో ఆత్మ రక్షణ పొందాలని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వై అశోక్ పిలుపునిచ్చారు. ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖము ఆనందంతో గడపాలని మెట్టెక్కి వలస జీసస్ జీసస్ రోలింగ్ స్పిరిట్ ఫైర్ మినిస్ట్రీ సంఘ సేవకులు జార్జి ముల్లర్ సందేశాన్ని అందించారు అలాగే పురాతన ఆంధ్ర బాప్టిస్ట్ సంఘం , చింతాడ, గాజుల కొల్లివలస, కృష్ణాపురం, సైలాడ ,కొర్లకోట, ఐజేనాయుడు కాలనీ, వెంగళరావు కాలనీ, పాత అముదాలవలస, లతోపాటు కొన్ని ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న ఏసుక్రీస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు..



## 22ఏ భూములపై ప్రత్యేక డ్రైవ్

### 26న 'మీ చేతికి.. మీ భూమి' కార్యక్రమం

### మంత్రి అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం : డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):**
అర్హత ఉన్నప్పటికీ గత పాలకుల తప్పిదాల వల్ల 22ఏ జాబితాలోకి వెళ్లిన భూముల విషయంలో బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ నెల 26న ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి 22ఏ భూస్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత భూముల అంశంపై రైతులు, భూ యజమానులు తమ విజ్ఞాపనలు సమర్పించుకోవచ్చని, రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. జాబితాలోని నిషేధిత భూముల అంశాన్ని ఇప్పటికే క్యాబినెట్‌లో చర్చించామని, అందుకు అనుగుణంగానే ఈ భూస్వేచ్ఛ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వే పేరిట రికార్డులను అస్తవ్యస్తం చేసిందని విమర్శించారు. ఆ గందరగోళాన్ని సరిచేసి, ప్రజల అభ్యంతరాలు స్వీకరించి, భూ రికార్డుల్లో పారదర్శకత పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని వివరించారు.అర్హత ఉండి గత పాలకుల తప్పిదాల కారణంగా 22ఏ, 22-1ఏ, 22-1బీ, 22-1సీ, 22-1డీ జాబితాల్లో చేరిపోయిన భూముల విషయాలను ఆ రోజు తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, అన్ని స్థాయిల రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే వీరికి మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు.

## మౌలిక సూత్రాలపై పట్టుంటేనే ఉజ్వల భవిష్యత్తు

### ఎన్.ఐ.టి అలహాబాద్ ప్రొఫెసర్ డా. రవీంద్ర.

**శ్రీకాకుళం: డిసెంబరు 25 (లక్ష్యం న్యూస్):**
ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో రాణించాలనుకునే విద్యార్థులు మౌలిక సూత్రాలపై పటిష్టమైన పట్టు సాధించాలని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుని కష్టపడితేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అలహాబాద్ మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డొగ్గ రవీంద్ర పేర్కొన్నారు.ఎచ్చెర్ల, రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'మోడలింగ్ అండ్ సిమ్యులేషన్ ఆఫ్ రిన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈఈఈ నాలుగో ఏడాది విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో అకాడమిక్ నైపుణ్యాలతో పాటు మ్యాట్‌ల్యాబ్ వంటి సాఫ్ట్‌వేర్లపై పట్టు సాధించడం వృత్తిపరంగా ఎంతో మేలు చేస్తుందని రవీంద్ర ఈ సందర్భంగా వివరించారు. 'రైట్ ఏజ్ – రైట్ టైమ్ – రైట్ డెసిషన్' అనే సూత్రాన్ని పాటిస్తూ అంకితభావంతో చదవాలని పిలుపునిచ్చారు. అనంతరం అకాడమిక్ డీన్ డాక్టర్ మేరుగు శివరామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నిరంతర కృషిని అలవర్చుకోవాలని, నిర్ణయాత్మక శక్తి ఉంటే జీవితంలో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చనే తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. బాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, ఈఈఈ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శివరాంపురం సర్పంచ్ నియామకం

**నందిగాం: డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):ః ప్రతినిధి):**
నందిగామ మండలం శివరాంపురం గ్రామపంచాయతీ కి చెందిన సర్పంచ్ సబ్జీ జానకి రామయ్య ను తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకం చేసినట్లు పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో విడుదల చేసింది. ఈ అవకాశం కల్పించినందుకు ముందుగా కేంద్రమంత్రి శ్రీ కె రామ్మోహన్ నాయుడు గారి కి ,అలాగే వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె అచ్చెన్నాయుడు గారికి ,అలాగే పంచాయతీ ప్రజలందరకు సర్పంచ్ శ్రీ సబ్జి జానకి రామయ్య గారు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



సర్పంచ్ సబ్జీ జానకరామయ్య

## ప్రజల డిపాజిట్లకు సువర్ణావకాశం!

- డీసీసీబి 'నవతి'తో అధిక వడ్డీ భరోసా
- 900 రోజులకు 9% వడ్డీ సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక మేలు
- నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ((లక్ష్యం న్యూస్): దినపత్రిక ప్రతినిధి):**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) 89 ఏళ్ల విశ్వసనీయ సేవల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 90వ సంవత్స రంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంలో నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు పిలుపునిచ్చారు. గురువారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఈ పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభిం చారు.ఈ పథకం 900 రోజుల కాలపరిమితితో అమలు చేయ నున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఇందులో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతర ఖాతాదారులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు వెల్ల డించారు. అధిక వడ్డీ రేటుతో భద్రత కలిగిన ఈ పథకం ప్రజ లకు మేలు చేకూర్చేలారూపొం దించబడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చె న్నాయుడు మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవలం దించడం అభినందనీయ మన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచిం చారు. 'నవతి ప్రత్యేక డిపా జిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ లాభం కలగడం సంతోషకరమని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం ప్రశంసనీయ మన్నారు.బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగ వంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. రైతులు, ప్రజలు, ఖాతాదా రులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్.సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నా రాయణ, వరప్రసాద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నవతి ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

## డ్రగ్స్ ను సమూలంగా రూపుమాపదం.




**పలాస: డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):**
సమాజంలో డ్రగ్స్ ను, గంజాయిని సమూలంగా రూపుమాపుదామని మందస మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే. కృష్ణ ప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బావన దుర్యోధన మాట్లాడుతూ క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలనికోరారు. ఇటువంటి అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన జన్కర్ డాన్స్ స్కూల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ పెడరేషన్ కార్యదర్శి కుమార్ నాయక్, బాలిగాం పి ఎస్ సి ఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ముడుముంచి నవీన్ కుమార్,భావన పురుషోత్తం, గొర్ల హరీష్,అడ్డి ఈశ్వరరావు, అడ్డి దండాసి,పులారి జోగారావు,సుమంత్ తదితరులు పాల్గొన్నారు..

## మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్







**ఆముదాలవలస, డిసెంబర్ 25,(లక్ష్యం న్యూస్):**
ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్, పొందూరు వారి ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన మెగా సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఆముదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సపై మార్గనిర్దేశం కూడా చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, జేమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతుసహకార బలానికి కాలెండర్ రూపంలో కొత్త దిశ!

## -డీసీసీబీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):తెలుగు దినపత్రిక (ప్రతినిధి):**
రైతాంగానికి అండగా నిలుస్తూ, సహకార బ్యాంకింగ్‌కు నూతన ఉత్సాహాన్ని నింపేలా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ (డీసీసీబీ) రూపొందించిన నూతన క్యాలెండర్‌ను కోటబొమ్మాళి మండలం నిమ్మడ క్యాంపు కార్యాలయంలో గురువారంరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఘనంగా ఆవిష్కరించారు. నిమ్మాడ లోని ఆయన క్యాంప్ కార్యాల యంలో జరిగిన ఈ కార్యక్రమం సహకార రంగానికి ప్రాధాన్య తను మరింత చాటిచెప్పింది.ఈ సందర్భంగా మంత్రి అచ్చె న్నాయుడు మాట్లాడుతూ, రైతుల ఆర్థిక అభివృద్ధిలో సహకార బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొ న్నారు. డీసీసీబీ రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని ప్రశంసించారు. క్యాలెండర్ ద్వారా బ్యాంక్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై


బ్యాంకు క్యాలెండరు ను ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

అవగాహన పెరగడమే కాకుండా రైతుల్లో విశ్వాసం మరింత బలపడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్. సూర్య నారాయణ మాట్లాడుతూ, రైతు కేంద్రిత సేవలే బ్యాంక్ లక్ష్యమని తెలిపారు. ఆధునిక బ్యాంకింగ్ సేవలతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్ర మంలో బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా టిడిపి పార్లమెంటరీ కమిటీలో ఢిల్లీశ్వరరావు , మాధవి లకు చోటు.





**ఆముదాలవలస,డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్):**
శ్రీకాకుళం జిల్లా టిడిపి పార్లమెంటరీ పార్టీలో కమిటీ సభ్యులను ప్రకటించడంతో ఆముదాలవలస అగ్రస్థానం లభించింది. బుధవారం రాత్రి జిల్లా పార్లమెంటరీ పార్టీ టిడిపి కమిటీని రాష్ట్ర టిడిపి కమిటీ ప్రకటించింది . ఇందులో జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ఆర్గనైజింగ్ కార్యదర్శులు స్థానాలను ప్రకటించారు. ఇందులో ఇప్పటికే ఆముదాలవలసకు చెందిన మొదలవలస రమేష్ జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా, అలాగే ఆముదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన డిల్లేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల వెంకయ్య పేట గ్రామానికి చెందిన శిమ్మ మాధవిని జిల్లా టిడిపి పార్టీలో పదవి లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. వీరికి పలువురు అభినందించారు.

# రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025...

ఈ అవార్డు పొందిన వార్లలో
1) కలవూరి.పద్మ. బ్లైండ్ తను పేద విద్యార్థులకు. విద్యా రంగంలో కృషి చేస్తున్నారు.. వారి సంకల్ప బలమే వారికి వారి విజయానికి సోపానం.
2) పోరిక అర్పిత.తను అన్ని రంగాల్లోనూ, అందరికీ అందుబాటులో ఉంటూ, అన్ని రకాల సేవలను అందిస్తూ, ప్రతి ఒక్కరిని ఆత్మానందం కలిగిస్తుంది... తను గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు మరియు వారి భాష కోసం ఎనలేని కృషి చేస్తున్న మహాగనురాలు.....
3) పోరిక అన్నపూర్ణ. వీరు పేద ఆడపిల్లల పట్ల ఎనలేని శ్రద్ధ వహిస్తూ , పాఠశాల విద్యార్థుల పట్ల తల్లి వంటి ప్రేమను చూపిస్తారు.. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దినారు.. మరి వారి కుటుంబాన్ని పద్యంలో కూడా చక్కని తల్లి తండ్రి పాత్ర వహిస్తూ ఉన్నారు.....
4) వి జ్యోతి వీరు అంగన్వాడీ పిల్లలకు మాతృమూర్తి లాగా తన పిల్లల్లాగా సేవలందిస్తూ,....
వారిలా అన్నలను ఎంతో ఎంతోమంది చిన్నారులు, పాఠశాల పట్ల ప్రారంభ దశలో భయాన్ని పోగొట్టి, విద్య పట్ల మక్కువ చూపిస్తూ విద్యాభివృద్ధికి సాధన చేస్తున్నారు.. విద్యా జ్యోతిని వెలిగిస్తున్నారు.... మాకు ఈ అవార్డ్స్ అందిస్తున్న టాటా



రతన్ కెప్టెన్ సమూహానికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తూ ఉన్నాము..

# ఇచ్ఛాపురంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101 వ జయంతి వేడుకలు.

**ఇచ్ఛాపురం : డిసెంబర్ 24(లక్ష్యం న్యూస్):**
ఇచ్ఛాపురం బస్టాండ్ కూడలి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారి వాజపేయి గారు 101 వ జయంతి ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంగి లక్ష్మి మాట్లాడుతూ సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటారు, అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా, వారిని స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నాను. అచంచలమైన నిబద్ధతతో సుపరిపాలనను అందించి 21వ శతాబ్దపు భారతదేశానికి దిశానిర్దేశం చేసిన దార్శనిక రాజనీతిజ్ఞుడు వాజపేయి, నవ భారత నిర్మాణానికి కలలు గన్న వాజ్‌పేయి స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా కాకుండా, దేశ హితం కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని ఆయన తన జీవితాంతం అందించారు. అందుకే ఆయన జయంతి కేవలం ఒక స్మరణ మాత్రమే కాకుండా, విలువల రాజకీయాల అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కోశాధికారి వల్లంపాటి క్రిష్ణ ప్రసాద్ , భాస్కర్ రెడ్డి, రామూర్తి, కృష్ణ, చెన్నూరు ధర్మ, శాడి ధర్మ, శశి, ఎర్రయ్య,



శంకర్, కిరణ్ దాస్, దినేష్, మార్కండేయ, సాయి, స్థానికులు, స్కూల్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో

# భారతరత్న మాజీ ప్రధాని వాజ్పాయ్ 100వ జయంతి వేడుకలు



**రేపల్లె.. (లక్ష్యం న్యూస్):**
డిసెంబర్ 25..బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం రేపల్లె పట్టణంలో పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి 100వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వాజ్ పాయి చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు శివరాం ప్రసాద్ పూలమాలలు అలంకరణ చేసి నివాళు లర్పించారు
ఈ కార్యక్రమంలో గుమ్మడి సాంబశివరావు బేతపూడి వెంకటేశ్వరరావు చారుగుండ్ల కిషోర్ బాబు సింహాద్రి మాణిక్యరావు పిన్ని సాంబశివరావు అన్నం సాయి వరప్రసాద్ బోయిన ఉయ్యూరు..తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తదుపరి మిఠాయిలు పంచిపెట్టారు..

# వెదుళ్లవలస లో మేలుకొలుపు సందడి,.





**ఆముదాలవలస, డిసెంబర్ 25, (లక్ష్యం న్యూస్):**
ధనుర్మాసం సందర్భంగా పల్లెల్లో కూడా మేలుకొలుపుల సందడి ఎక్కువవుతుంది. గురువారం ఆముదాలవలస మండలంలోని వెదుళ్ళవలస లో వేకువజామునే స్నానం మాచరించి, దేవుని( గోదాదేవి) పటముతో గ్రామంలో దైవ నామ స్మరణతో దైవ గీతాలు ఆలపిస్తూ గోవిందా హరి గోవిందా అంటూ గ్రామంలో మేలుకొలుపు కార్యక్రమాన్ని పెద్దలతో పాటు చిన్నారులు పాల్గొనడంతో గ్రామాల్లో మేలుకొలుపు సందడి నెలకొంది.

# దేవదాస్ మాస్టర్ ఇంటివద్ద ఘనంగా బాలల క్రిస్మస్ వేడుకలు

**ఏసుక్రీస్తు జననం మానవ జాతికి గొప్ప శుభోదయం ఎమ్మెల్యే సతీమణి స్వాతి శంకర్, ఏసుప్రభు అందరికీ దేవుడే టిడిపి మండల అధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి**



**గార మండలం డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్): తెలుగు దినపత్రిక**
శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం గ్రామంలోఏసుక్రీస్తు జననం తో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏసుక్రీస్తు జననంతో మానవజాతికి గొప్ప శుభోదయం అంటూ ప్రార్థననిర్వహించారు.గురువారం క్రిస్మస్ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నంలో దేవదాస్ మాస్టర్ ఇంటి వద్ద ఏసుక్రీస్తు సేవకులు ఘనంగా ప్రార్థనలు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ సతీమణి స్వాతి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి గార మండలం టిడిపి అధ్యక్షులు లోపింటి రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా భారీ కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఆనందంప చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి స్వాతి శంకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ద్వారా మానవజాతి యొక్క పాప శాప నుండి విడుదల విమోచన కలిగిందని దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి అవకాశం లేని మన పట్ల దేవుని కృప ద్వారా ఏసుక్రీస్తు నందు మానవులు విశ్వాసం ఉంచడం మానవులు చేసిన పాపాలు ఒప్పుకొని ఏసుక్రీస్తు రక్తంతో కడగబడుట ద్వారామానవులకు దేవుని రాజ్యంలో ప్రవేశం యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనకు రక్షణ అనుగ్రహించబడింది. తద్వారా క్రీస్తునందు పూర్తి విశ్వాసంతో ఆత్మ రక్షణ పొందాలని ఆమె పిలుపునిచ్చారు. గార మండలం టిడిపి అధ్యక్షులు రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖము ఆనందంతో గడపాలని సందేశాన్ని అందించారు ఏసుప్రభువు అందరికీ దేవుడే అంటూ కొనియాడారు. ఏసుక్రీస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా దేవదాస్ మాస్టర్ ఇంటి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డికి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు.శంకర్ సతీమణి స్వాతి శంకర్,గార మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లోపింటి.రాధాకృష్ణారెడ్డి, తాలూరి శివప్రసాద్ దాలప్ప, ఫిషర్మేన్ డైరెక్టర్ డిల్లేశ్వరరావు, పొట్నూరు.కృష్ణారావు మైలేపల్లి.శివరావు, దుమ్ము.సంజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణికుమార్ నాయక్.



ఈ సమావేశంలో. నెక్కొండ మండల పరిధిలోని అనే ఒక చిన్న గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించి చిన్న తనంలోనే జీవితంలో ఎంతో ఉన్నత స్థాయిలో ఉండాలని కసితో ఎంతో ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం సాధించి తన పుట్టిన కుటుంబానికే కాదు ఇటు తాను జన్మించిన లంబాడా జాతికి ఎంతో గొప్ప పేరు తెచ్చిపెట్టారు. భారాతదేశానికి పరిపాలించే ఢిల్లీలో కూడ తాను ఉద్యోగం చేసి శాబాష్ అనిపించారు. తన జీవితంలో అనేక ఎదురు ఒడిదడుగులు వచ్చిన ఎదురుకొని వాటికి దీటుగా పనిచేస్తూ,ఎంతో మంది పార్టీ నాయకులు అన్యాయంగా పని చేయమంటే వారికి కూడ ధీటుగా సమాదం చెప్పి న్యాయం వైపు నిలిచినా ఒక గొప్ప వ్యక్తి బానోత్ వెంకన్న నాయక్. ఇటు ఉద్యగానికి న్యాయం చేస్తూ అటు తాను జన్మించిన జాతి కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ జాతి ఐక్యత కోసం చాలా కష్ట పడుతూ ఈరోజు గోర్ సిక్వాడీ రాష్ట్ర ప్రెసిడెంట్ గా కూడ పని చేస్తున్నారు.జాతిని జాగ్రతి చేయడంలో తన వ్యక్తిగత జీవితానికి కూడ త్యాగం చేసారు. సంవత్సరం క్రితం అడిషనల్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ డైరెక్టర్ ప్రమోషన్ పొందిన బానోత్ వెంకన్న నాయక్ గారికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు జనగాం జిల్లా గోర్ సేన గుగులోత్ తిరుపతి. బాదావత్ బాలాజి నాయక్ గోర్ సిక్వాడి . ఘ్రుఘు నాయక్ ఉషన్ నాయక్ జనగాం జిల్లా గోర్ సేన గౌరవ అధ్యక్షులు గుగులోత్ వినేష్ నాయక్ . తదితరులు పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు






- క్రీస్తు జన్మించిన పర్వదినాన్ని భక్తిశ్రద్ధలు ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహిస్తున్న క్రైస్తవ సంఘాలు
- క్రైస్తవ సంఘ పెద్దలు ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా బారి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న క్రైస్తవ సోదర సోదరీమణులు

క్రిస్మస్ సందర్భంగా పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని అన్ని గ్రామాల లూదరన్ చర్చీలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ పెద్దలు ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి క్రిస్మస్ సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లూథరన్ చర్చిలకు విద్యుత్ కాంతులతో భారీ లైటింగ్ వేశారు. అనంతరం క్రీస్తు జన్మించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సంఘ పెద్దలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా చర్చ్ (దేవుని మందిరాని )కి వచ్చిన క్రైస్తవ సోదర సోదరీమణులకు సంఘ పెద్దల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు సమకూర్చారు. అనంతరం కారంపూడి లుతరన్ చర్చిలో సంఘ పెద్దలు మరియు సంఘ పాస్టర్.. మాణిక్యరావు ల ఆధ్వర్యంలో చర్చిలో అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా ఒప్పిచర్ల లుతరన్ చర్చి పాస్టర్ రెవ. చాట్ల మహేష్ ఫణి మాట్లాడుతూ దావీదు పట్టణంలో నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి ఉన్నాడు. అయితే ఈ రక్షకుడు ప్రజల హృదయాల్లో జన్మించాలని కోరుకుంటున్నాడు. క్రీస్తు మనకు శాంతి, సమాధానం, ఓర్పు, దయ ఇతరుల పట్ల కలిగి ఉండాలనే మన కొరకు మానవునిగా పశువుల పాకలో జన్మించాడని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజన ప్రజలకు ప్రత్యేక పిజిఆర్ఎస్

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్.ఐ. ఏ.ఎస్



**బాపట్ల డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్): :** జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు మరియు గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కు మరియు గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా చివరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిస్కార వేది ద్వారా అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో విభిన్న ప్రతిభావంతు లు గిరిజనులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేసి సమస్య లు పరిష్కరించుకోవచ్చునని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మాజీ సైనికుడు లుక్క శ్రీనివరప్రసాద్ అమర్ రహే....

## రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల డిసెంబర్ 25 (లక్ష్యం న్యూస్): :-** ఇటీవల బాపట్ల మండలం చింతావారిపాలెం గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు యాక్సిడెంట్ వలన దుర్మరణం చెందిన ముత్తాయపాలెం గ్రామానికి చెందిన మాజీ సైనికుడు లుక్క శ్రీనివరప్రసాద్ పార్ధీవ దేహం పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు మువ్వన్నెల జెండాను కప్పి పూలమాలలు తో ఘనమైన నివాళులు అర్పించిచారు. బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా ఆదేశాల మేరకు వారి కార్యాలయ సిబ్బంది మునిపల్లె శ్రీనివాసరావులు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర తెలియ జేశారు. అంతిమంగా స్వర్గీయ మాజీ సైనికుడు లుక్క శ్రీనివరప్రసాద్ కు జోహార్లు అర్పించి భారతమాతకు జేజేలు పలికారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర స్వర్గీయ మాజీ సైనికుడు లుక్క శ్రీనివరప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు.


# పర్యాటక పునాది..!భవిష్యత్తుకు నాంది..!!

## - బాపట్ల పాండురంగాపురం రహదారికి 15 కోట్ల నిధులు.

## - బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడి



మాటల్లోస్పష్టత.. చేతల్లో కార్యదక్షత.. చెప్పింది చేయటమే ఆయన ప్రత్యేకత. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధి కి ఒక సమగ్రమైన ఆలోచన విధానంతో, నిరంతరం అదే తపనతో ముందడుగు వేస్తూ.. అభివృద్ధిలో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. సమర్థత కలిగిన ప్రణాళికలు అమలు చేయటం ద్వారా నియోజకవర్గ ప్రగతికి పెద్దపీట వేశారు. ప్రగతి దిశగా పనిచేసే నేతకు ప్రజల నీరాజనాలు ఎప్పటికీ ఉంటాయనే అక్షర సత్యాన్ని అక్షరాల రుజువు చేస్తున్నారు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. అభివృద్ధిలో బాపట్ల నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఆయన ఆలోచన విధానం ఒక నిర్మాణాత్మకమైన ప్రగతికి నాంది పలుకుతోంది. సంపూర్ణమైన భవిష్యత్తుకు పునాది వేస్తోంది. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రతిపాదనలు, ప్రణాళికలు, సిద్ధమవుతున్నాయి. తాజాగా 15 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో బాపట్ల నుండి పాండురంగపురం రహదారి ఆవిష్కృతం కాబోతోంది. ఇప్పటికే బాపట్ల పర్యాటక రంగం ప్రగతి దిశగా పరుగులు పెడుతున్న నేపథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ రంగంలో అమలు జరగబోతున్నాయి. బాపట్ల జిల్లా కేంద్రం నుండి 8 కిలోమీటర్ల పాండురంగాపురం రహదారి నిర్మాణం కోసం శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు శతవిధాల ప్రయత్నాలు చేసి సఫలీకృతులయ్యారు. దీని అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో విశేషంగా కృషి చేశారు. ఈ రహదారిని విస్తరించటంతో పాటు, ఈ ప్రాంతాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో దీనికోసం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పటిష్టమైన ప్రణాళికను అమలు చేయబోతున్నారు. ఈపురుపాలెం స్ట్రెట్ కట్ మీద వంతెన నిర్మాణ పనులు త్వరలోనే రూపుదిద్దుకోబోతున్నాయి. సుమారు 11 కోట్ల రూపాయలు వ్యయంతో ఈ వంతెన ఏర్పాటు కాబోతోంది. ఇప్పటికే సూర్యలంక తీరం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం 97 కోట్ల రూపాయలను వెచ్చించడమే కాకుండా, పర్యాటక మణిహారంగా తీర్చిదిద్దే క్రమంలో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే పాండురంగాపురం రహదారికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేసిన సిఫార్సును ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయటంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతుంది. నూతన సంవత్సరం నుండి ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. బాపట్ల పర్యాటకరంగా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన చొరవ తీసుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా బాపట్ల పర్యాటకంగా అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న ఘనత ఒక కూటమి



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

TR&B Department - MDR (Plan) works - Administration Sanction for the work "Widening & Strengthening of Bapatla- Pandurangapuram road from Km 0/000 to 8/000 in Bapatla District" for an amount of Rs.1520.00 Lakhs under the Head of Account 5054-04-MH337- GH11 -SH (09)-530-531 (MDR Plan) - Accorded - Orders - Issued.

TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS-III) DEPARTMENT

G.O.Rt.No.665 — Dated: 24.12.2025

Read the following:

1. From Sri Vegesana Narendra Varma Raju, M.L.A., Bapatla Constituency, Bapatla Dist., Andhra Pradesh, Lr No.MLA, Bapatla/466/2024, dated:23.07.2025.
2. Govt. Memo.No.2913764/R-III/A2/2025, Dated: 23-07-2025.
3. Letter from the Engineer-in- Chief (R&B), State Roads (MDR), Vijayawada, letter no: Work Proposals/DCE(R)/EE(TEC)/DEE-4/AEE/ 2025, dated:11-09-2025 through the e.file bearing no.2969639.

*****

ORDER:

In the letter 3rd read above, the Engineer-in- Chief (R&B), State Roads (MDR), Vijayawada has requested the Government to accord administrative sanction for the work "Widening & Strengthening of Bapatla- Pandurangapuram road from Km 0/000 to 8/000 in Bapatla District" for an amount of Rs.1520.00 Lakhs under the Head of Account 5054-04-MH337-GH11-SH (09)-530-531 (MDR Plan).

2. After careful examination of the proposal, Government hereby accord administrative sanction for an amount of Rs.1520.00 Lakhs (Rupees Fifteen Crore and Twenty Lakhs only) for the work "Widening & Strengthening of Bapatla- Pandurangapuram road from Km 0/000 to 8/000 in Bapatla District under the Head of Account 5054-04-MH337-GH11- SH (09)-530-531 (MDR Plan).

3. The Engineer-in- Chief (R&B), State Roads (MDR), Vijayawada, A.P shall take further necessary action in the matter.

4. This order is issued with the concurrence of Finance (FMU.TR&B) Department vide their Fin U.O.No. FIN01-FMU0MRAS(TRBD)/119/2025-FMU-TR-B Computer No.2991248, Dated:10.12.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OFANDHRA PRADESH)

MOVVA TIRUMALA KRISHNA BABU
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in- Chief (R&B), (State Roads) MDR, Vijayawada, A.P.
Copy to:
The Finance (FMU.TR&B) Department, A.P.
The Director of Treasuries & Accounts, Mangalagiri, A.P.
The Director of Works & Accounts, Mangalagiri, A.P.
The Pay and Accounts Officer, Mangalagiri, A.P.
The OSD to Hon'ble Minister (R&B).
The P.S. to Special Chief Secretary to Govt., T,R&B Dept.
Sf/Sc (2913764)

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

ప్రభుత్వానికే దక్కిందని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, జనార్దన్ రెడ్డి, లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధమైన సహకారంతో బాపట్ల పర్యాటక రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

# నూతనంగా సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..



**రేపల్లె (లక్ష్యం న్యూస్): డిసెంబర్ 25.** నిజాంపట్నం మండలంలోని ఆముదాల పల్లి పంచాయతీ కొమరువోలు గ్రామంలో సిసి రోడ్డుకు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నరసరావుపేటలో అట్టహాసంగా ప్రారంభమైన అఖిలభారత

# “ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన“!

## - క్రీడా ప్రాంగణంలో హోరెత్తిన పల్నాడు పౌరుషం!



నరసరావుపేట (లక్ష్యం న్యూస్):డిసెంబర్ 25 :నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు స్టేడియంలో, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో, మాజీ మంత్రివర్యులు మరియు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులు: నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు మరియు కన్నా లక్ష్మీనారాయణ జెండా ఊపి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఉత్సాహం: తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన మేలురకపు ఒంగోలు గిత్తల విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. పిలుపు: మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి నాయకులు మరియు వేలాదిమంది రైతు వారి క్రీడాభిమానులు పాల్గొన్నారు మరియు దాతలు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు కమిటీ మెంబెర్స్ రొంపిచర్ల నర్సరావుపేట మండలం టౌన్ నాయకులు మరియు నరసరావుపేట శాసనసభ్యుల తనయుడు చదలవాడ ఆదిత్య బాబు బల ప్రదర్శన పోటీలను తిలకించారు రైతులకి బహుమతులు ప్రధానం చేశారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటమి అంటేనే పశు సంపదను పోషించటం దశ దశలో మన తెలుగువారి యొక్క సాంస్కృతి సంప్రదాయాలని దేశవ్యాప్తంగా తెలియపరచడం నరసరావుపేట అభివృద్ధి తో పాటు రైతుకు సేవ చేసుకునే భాగ్యంగా రైతులు సంతోషంగా ఆనందంగా ఉండాలని ఈ బృహత్రా కార్యక్రమాన్ని ఐదు రోజుల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలియజేశారు. మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ఏర్పడిన తర్వాత 18 నెలలు గడిచిన తర్వాత అభివృద్ధితోపాటు అఖిలభారత ఎద్దుల పందాలు బల ప్రదర్శన నిర్వహించడం డాక్టర్ అరవింద్ బాబుకి సాధ్యమని తెలియజేశారు. ఇది ఒక మంచి కార్యక్రమాన్ని మనలో భాగమైనటువంటి పశుసంపదను పెంచి పోషించుకోవడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే ఇక్కడున్నటువంటి రైతు వారి స్టాల్స్ రైతులకు ఉపయోగపడేటటువంటి విత్తనాలు పురుగుమందులు పంటకు సంబంధించినటువంటి వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటుచేసిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వెటర్నరీ డిపార్ట్మెంట్కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య వేములపల్లి నర్సయ్య సుబ్బరాయుడు గుప్తా బిజెపి నాయకులు జనసేన నాయకులు నరసరావుపేట ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

# పెద్దపులుగువారిపాలెం గ్రామం కోడిపందాల ముఠాను పట్టుకున్న కర్లపాలెం ఎస్ఐ రవీందర్



**కర్లపాలెం (లక్ష్యం న్యూస్):డిసెంబర్25:** కర్లపాలెం పోలీస్ స్టేషన్కు అందిన సమాచారం మేరకు, కర్లపాలెం ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పెద్దపులుగువారిపాలెం గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 16 మంది ఆటగాళ్లను అదుపులోకి తీసుకొని, పందేలకు ఉపయోగించిన 6 కోళ్లతో పాటు రూ.14,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు రిమాండ్ పొడిగింపు

- జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి బ్రదర్స్
- జనవరి 7 వరకు రిమాండ్ పొడిగించిన జడ్జి
- ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులు



**మాచర్ల (లక్ష్యం న్యూస్):డిసెంబర్ 25 :**జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్ గా విచారించారు. వీరి రిమాండ్ ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. కేసు వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏ6గా, పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని ఏ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరు నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO